


ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
email : lakshyam2013@gmail.com
ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా
R.N.I. No. APTEL/2013/48712




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి : 12 సంచిక : 172 బుధవారం 30-07-2025 పేజీలు : 8 వెల :3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం



- అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు స్వీకరించండి
- సింగపూర్ పారిశ్రామికవేత్తల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో

## అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంపై మంత్రి నారాయణ అధ్యయనం




- పుంగోల్ పాయింట్ కేవ్ టౌన్ షిప్‌ను సందర్శించిన మంత్రి
- సుస్థిర పట్టణాభివృద్ధికి ఉపయోగపడే అంశాల అధ్యయనం
- డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశం

2లో

## ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామి



- 2019 నుండి ఏపీలో వచ్చిన ప్రభుత్వం సహకారం ఆగిపోయింది
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలి సింగపూర్ దేశ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన
- కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ భాగస్వామ్యం విలువైందని ప్రకటన

2లో

# సింగపూర్ హంగులతో విశాఖ ఐటీ కారిడార్

- విశాఖకు డేటా పవర్ హౌస్ వస్తుందా...?
- మంత్రి లోకేష్ - ఎస్.టి. టెలిమీడియా భేటీతో భారీ ఆశలు...!

**విశాఖపట్నం, జూలై 29 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ విప్లవానికి మరో కొత్త అవకాశం తెరపైకి వచ్చింది. సింగపూర్‌లో పర్యటిస్తున్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్, ఎస్.టి. టెలిమీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లావత్‌తో కీలక భేటీ జరిపారు. ఈ సమావేశం పర్యవసానంగా, విశాఖపట్నాన్ని దేశంలోనే ఒక అగ్రగామి "డేటా సిటీ"గా తీర్చిదిద్దే ప్రయత్నాలకు శుభారంభం కావచ్చని బలమైన ఆశలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భేటీలో మంత్రి లోకేష్, విశాఖపట్నంలో అత్యాధునిక గ్రీన్ ఎనర్జీ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎస్.టి. టెలిమీడియాకు ప్రతిపాదించారు. భారత దేశంలో తమ కార్యకలాపాలను రెట్టింపు చేయాలని సంస్థ భావిస్తున్నందున, డేటా సెంటర్ల స్థాపనకు విశాఖపట్నం అన్ని విధాలా అనుకూలమని లోకేష్ స్పష్టం చేశారు.**






విశాఖపట్నంలో లభించే స్థలం, మౌలిక సదుపాయాలు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డేటా సెంటర్‌కు సరిపోతాయని ఆయన వివరించారు. అత్యాధునిక కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో బలమైన డిజిటల్ ఎకో సిస్టం నిర్మించడానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని లోకేష్ ఎస్.టి. టెలిమీడియాను కోరారు. మంత్రి లోకేష్ ప్రతిపాదనలకు రీతూ మెహ్లావత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె తమ సంస్థ భారత దేశంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యకలాపాలను వివరించారు. ప్రస్తుతం భారత్‌లో 10 ప్రధాన నగరాల్లో 30 డేటా సెంటర్లను 311 మెగావాట్ల క్రిటికల్ ఐటీ లోడ్‌తో నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో తమ డేటా సెంటర్ల సామర్థ్యాన్ని 550 మెగావాట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను తమ సంస్థ ఉన్నత స్థాయి బృందం దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లావత్ హామీ ఇచ్చారు.సింగపూర్‌ను ప్రధాన కేంద్రంగా కలిగిన ఎస్.టి. టెలిమీడియా, సింగపూర్ ప్రభుత్వ యాజమాన్యంలోని టెమాసెక్ హోల్డింగ్స్‌కు అనుబంధ సంస్థ. కమ్యూనికేషన్స్, మీడియా, ఇన్ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీ (ఐసీటి), డేటా సెంటర్లు వంటి రంగాలలో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ డేటా సెంటర్ ఆపరేటర్‌లలో ఒకటిగా పేరుగాంచింది. భారతదేశంలో ఇది ఎస్‌టీటీ జీడీసీ ఇండియా పేరుతో కార్యకలాపాలు సాగిస్తోంది. అనుకున్న విధంగా ఎస్.టి. టెలిమీడియా విశాఖకు వస్తే, రాష్ట్రానికి అత్యాధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలు లభిస్తాయి. విశాఖపట్నం ప్రత్యేకంగా ఒక శక్తివంతమైన డేటా హబ్‌గా రూపుదిద్దుకుంటుంది. తద్వారా భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.



## సింగపూర్‌లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ముఖ్యాంశాలు..

### ఏపీలో పెట్టుబడి అవకాశాలపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్

సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ, సింగపూర్ కు చెందిన పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.
ఏపిలో పెట్టుబడులకు గల అవకాశాలను, ప్రభుత్వ పాలసీలను వివరించిన సీఎం చంద్రబాబు
డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు ఎపి అనుకూలమన్న ముఖ్యమంత్రి
విశాఖలో ఐటీ కంపెనీల స్థాపనకు అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేశామన్న సీఎం
డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని వివరించిన ఏపీ సీఎం
అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నట్టు స్పష్టం
2026 జనవరి నాటికి ప్రారంభం అయ్యే క్వాంటమ్ వ్యాలీ ఎకో సిస్టమ్ లో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులకు అవకాశం ఉందన్న చంద్రబాబు
సింగపూర్ కంపెనీలు క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలు పొందటంతో పాటు పరిశోధనలు చేయొచ్చు
ఇప్పటికే గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ దిగ్గజ కంపెనీలు విశాఖకు వస్తున్నాయన్న మంత్రి నారా లోకేష్

## ఏనుగులు సంచరించే ప్రాంత ప్రజలను ఎప్పుడూ అప్రమత్తం చేయాలి

- గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ముందస్తు సమాచారం ఇవ్వాలి
- అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేయాలి
- అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం



**అమరావతి, జూలై 29 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ సిబ్బంది గ్రామాలలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం అటవీ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఏనుగుల గుంపుల సంచారం, పంట పొలాలను ధ్వంసం చేయడం, ఏనుగుల దాడిలో ఇటీవల ఒక రైతు దుర్మరణంపై సమీక్షించారు. సోమవారం ఉదయం చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనపై అధికారులు వివరాలు అందించారు. 11 ఏనుగులు (ఇందులో నాలుగు ఏనుగులు పిల్లలు) ఒక గుంపుగా తిరుగుతూ కళ్యాణి డ్యామ్ సమీపంలోని సత్యసాయి ఎస్టీ కాలనీ దగ్గర పొలాలు, తోటలు తొక్కివేశాయని వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను

మిగితా 2లో

## రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా విశాఖ




- కెప్పెల్, జీఐసీ, విల్మార్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ
- ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలను వివరించి... భాగస్వామ్యానికి పిలుపు

**సింగపూర్, జూలై 29 :** నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మౌలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు.

సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా సీఎం వివిధ పారిశ్రామిక దిగ్గజ కంపెనీలతో బేటీ అయ్యారు. అమరావతి నగర అభివృద్ధిలో కెప్పెల్ భాగస్వామ్యంపై ప్రధానంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను

మిగితా 2లో

## ఏపీలో ఏఐ రీసెర్చ్... ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి..




2లో

## ఆగస్టు 25 నుండి వారం రోజుల పాటు స్మార్టు రేషన్ కార్డుల పంపిణీ

6లో




- రాష్ట్ర ఆహార.. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

## లాజిస్టిక్ కారిడార్‌గా కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం

- సింగపూర్‌లోని జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్ సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు




**సింగపూర్, జూలై 29 :** ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలోని కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులను కలుపుతూ పారిశ్రామిక-లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ పోర్టులను అనుసంధానంతో పాటు, పోర్టులకు సమీపాన ప్రపంచశ్రేణి చమురు రిఫైనరీ ఏర్పాటు కానుందని సీఎం అన్నారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా ప్రతిష్టాత్మక జురాంగ్ పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించింది. జురాంగ్ ఐల్యాండ్ లో సింగపూర్ సృష్టించిన సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు సహా ఇతర మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రి బృందం పరిశీలించింది. సముద్రాన్ని పూడ్చి నిర్మించిన దీవిలో సమీకృత పెట్రోకెమికల్ ప్లాంట్, ఇంధన

మిగితా 2లో

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక



# డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం

**సింగపూర్, జూలై 29 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు.

డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని.. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో




సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా విశాఖ








గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు.

**జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం లక్ష్యం :**
అమరావతి నగర అభివృద్ధి, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమల రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పోరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతోనూ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం, స్థిరమైన పెట్టుబడులపై ప్రణాళికల రూపకల్పనపై చర్చించారు. వైద్య, విద్య, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాలు వంటి రంగాల్లో జీఐసీ పెట్టుబడులు పెట్టేలా అనువైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు.

**ఫుడ్ ప్రాసెసింగ్‌పై విల్మర్ ఆసక్తి :** అలాగే, విల్మార్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రూప్ హెడ్ రాహుల్ కలేతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా విల్మర్ టెక్నాలజీ అందుకు ఆసక్తి వ్యక్తం చేసింది.

# ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామి

**సింగపూర్, జూలై 29 :** సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ హ్యాండిల్ లో ట్వీట్ చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు. భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఆ సంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు.

సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు.

సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి ట్వీట్ లో పేర్కొన్నారు.

**ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది**
వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైనదని సీఎం తన ట్వీట్ లో పేర్కొన్నారు.

ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాల వల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సీఎం అన్నారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం తన ట్వీట్ లో ఆకాంక్షించారు. పరస్పరం గౌరవించుకుంటూ వివిధ రంగాల్లో అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేద్దామని సీఎం పేర్కొన్నారు.



సింగపూర్ మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. చిత్రంలో మంత్రులు నారా లోకేష్, భరత్, నారాయణ ఉన్నారు. ఈ భేటీలో ఏపీకి సింగపూర్ సహకారం, అభివృద్ధిలో భాగస్వామ్యంపై చర్చ జరిగింది.

## ఏనుగులు సంచరించే ప్రాంత ప్రజలను

# ఎప్పుడూ అప్రమత్తం చేయాలి

పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏనుగులు ఎటువైపు వెళ్తున్నాయి అనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్ళే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డి.ఎఫ్.ఓ. కార్యాలయాలు, పి.సి.సి.ఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలన్నారు. వీటితోపాటు ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు.

## అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంపై

# మంత్రి నారాయణ అధ్యయనం

**సింగపూర్, జూలై 29 :** అమరావతి నిర్మాణంలో పలు అంశాల్లో సింగపూర్ మోడల్ ను ఫాలో అవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇప్పటికే రాజధాని మాస్టర్ ప్లాన్ సింగపూర్ ప్రభుత్వం అందించింది...దీంతో పాటు ఏపీలో సుస్థిర పట్టణాభివృద్ధి సాధించేందుకు అవసరమైన అంశాలపై మంత్రి నారాయణ సింగపూర్ లో అధ్యయనం చేస్తున్నారు...సీఎం చంద్రబాబుతో పాటు సింగపూర్ వెళ్లిన మంత్రి నారాయణ....అక్కడి పలు ప్రాంతాలను సందర్శించారు..మంగళవారం ఉదయం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి పుంగోల్ పాయింట్ కేవ్ టౌన్ షిప్ ను మంత్రి నారాయణ సందర్శించారు..పుంగోల్ పాయింట్ కేవ్ సింగపూర్ లోని మొట్టమొదటి ఎకో టౌన్...సముద్ర తీరంలో స్మార్ట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్,గ్రీన్ మొబిలిటీ,కమ్యూనిటీ కేంద్రంగా నిర్మించిన భారీ హౌసింగ్ ప్రాజెక్ట్ ఇది...సుస్థిర పట్టణాభివృద్ధిలో నూతన విధానాలను పబ్లిక్ హౌసింగ్ కు అనుసంధానం చేయడానికి అవసరమైన వివరాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు..భవిష్యత్తులో అమరావతి స్మార్ట్ సిటీలో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ అభివృద్ధికి,వాతావరణ అనుగుణమైన ఇళ్ల నిర్మాణాలు,స్మార్ట్ వాటర్ మేనేజ్ మెంట్ కు సంబంధించిన అంశాలను మంత్రి నారాయణ అధ్యయనం చేసారు.పుంగోల్ పాయింట్ కేవ్ హౌసింగ్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీసుకున్న పలు అంశాలను అమరావతి నిర్మాణంలో ఉపయోగపడతాయని మంత్రి నారాయణ అన్నారు. ఇక మధ్యాహ్నం సింగపూర్ లోని డెల్ టెక్నాలజీస్ కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు..అమరావతి స్మార్ట్ సిటీని బ్లూ - గ్రీన్ సిటీగా నిర్మించాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది...దానికి తగినట్లుగానే మాస్టర్ ప్లాన్ కూడా రూపకల్పన చేసి నిర్మాణాలు చేస్తుంది ప్రభుత్వం...అయితే అమరావతిలో నిర్మాణాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,ఇతర నగరాలతో పోటీపడేలా నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులు మంత్రి నారాయణకు వివరించారు.

# ఏపీలో ఏఐ రీసెర్చ్... ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి...

### 'ఏఐ సింగపూర్' సంస్థను ఆహ్వానించిన ముఖ్యమంత్రి

### ఎస్ఐఏ ఇంజినీరింగ్ ప్రతినిధితోనూ భేటీ

### రాష్ట్రంలో విమానయాన రంగంలో అవకాశాలు వివరించిన సీఎం

**సింగపూర్, జూలై 29 :** ఆంధ్రప్రదేశ్‌ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని దృఢ నిశ్చయంతో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సింగపూర్ పర్యటనలో ఇందుకోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పర్యటన 3వ రోజైన మంగళవారం ఏఐ సింగపూర్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మోహన్ కంకణవల్లితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఏఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలని సీఎం ప్రతిపాదించారు. ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. టెక్నాలజీ ప్రమోషన్, డీప్ టెక్, ఏఐ రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలపైనా చంద్రబాబు-కంకణవల్లి మధ్య చర్చ జరిగింది.

**ఎంఆర్ఓ కేంద్రం ఏర్పాటుపై చర్చలు :**
ఎస్ఐఏ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌జీ జాన్ లిన్ విలిన్‌తోనూ చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టుల నిర్మాణం, అభివృద్ధి ప్రణాళికలను జాన్ లిన్ విలిన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఎంఆర్ఓ విధానం ద్వారా కొత్తగా నిర్మించే విమానాశ్రయ ప్రాజెక్టుల్లో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా తీసుకువచ్చిన పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి తెలిపారు. ముఖ్యంగా విమానయాన రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఏపీలో పర్యటించి పెట్టుబడులపై ఆలోచన చేయాలని సీఎం చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్ఐఏ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్వరలోనే రాష్ట్రానికి తమ కంపెనీ ప్రతినిధులను పంపిస్తామని చెప్పారు. ఎస్ఐఏ ఇంజినీరింగ్ వంటి సంస్థల అనుభవం, టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రపంచ స్థాయి ఎంఆర్ఓ కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని... ఈ కేంద్రం ఏర్పాటుకు విశాఖపట్నం, కృష్ణపట్నం వంటి ప్రాంతాలు అనుకూలమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# లాజిస్టిక్ కారిడార్‌గా కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం





కేంద్రాన్ని సింగపూర్ ఏర్పాటు చేసింది. పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రి బృందానికి సుర్బానా జురాంగ్ డిప్యూటీ డైరెక్టర్ టియో ఎంగ్ కియాట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీలీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి జురాంగ్ పెట్రో కెమికల్ కేంద్రాన్ని చూపించారు.

వ్యూహాత్మకంగా ఈ కేంద్రం ఎంత కీలకమైన సేవల్ని అందిస్తోందన్న అంశాలను సీఎంకు వివరించారు. ఈ కేంద్రం ఏర్పాటు కోసం చేసిన ప్రణాళికల్ని , వివిధ యుటిలిటీ మోడల్స్ తో పాటు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రికి చూపారు. పెట్రోకెమికల్ కేంద్రంలో ముడి చమురు ప్రాసెసింగ్ ప్రక్రియతో పాటు ఇతర ఉత్పత్తులైన పాలిమర్లు, ఇంధనాలు, స్పెషాలిటీ కెమికల్స్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులకు వివరించారు. మొత్తం 3 వేల హెక్టార్ల సముద్రాన్ని భూమిగా మార్చి అంతర్జాతీయ ప్రమాణాలతో పెట్రో కెమికల్ హబ్ ను ఏర్పాటు చేసినట్టు జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్ అధికారులు తెలిపారు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్మించినట్టు వివరించారు. ఈ భారీ ప్రాజెక్టులో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ తో పాటు సమీకృత భద్రతా వ్యవస్థలను కూడా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మరోవైపు ఏపీ పారిశ్రామిక ప్రగతిలో సింగపూర్ కంపెనీలు కూడా గ్లోబల్ పార్టనర్‌లుగా కలసి రావాలని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రితో జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ ను మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్, ఏపీ ఉన్నతాధికారులు కూడా సందర్శించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం 30 జూలై 2025

## విలేకరులకు హెల్త్ కార్డులు పంపిణీ...



పొన్నూరు జులై 29 ( లక్ష్యం న్యూస్)పొన్నూరు నియోజకవర్గ జర్నలిస్టుల కు హెల్త్ కార్డు లు అందించిన లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమాజ శ్రేయస్సు కోసం లక్ష్యంతో పనిచేసే పాత్రికేయులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండాలని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పొన్నూరు ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఎండి షరీఫ్ అధ్యక్షతన పొన్నూరు పట్టణం ఏపీజే అబ్దుల్ కలాం షాదీ ఖానా నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మండలం తాసీల్దార్ మహమ్మద్ జియావుల్ హాక్ మరియు పట్టణ సి ఐ యల్. వీర నాయక్ పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా 35 మంది జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందించడం జరిగింది. తాసిల్దార్ మరియు సిఐ లు మాట్లాడుతూ లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు అందించిన ఈ హెల్త్ కార్డులు జర్నలిస్టులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు . అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సభ్యులు ఈ హెల్త్ కార్డుల ద్వారా రాయితీతో కూడిన వైద్యం చేయించుకునే అవకాశం ఉందని తెలిపారు . ఏపీడబ్ల్యూజే గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎస్ఎన్ మీరా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వారికి హెల్త్ కార్డులు మంజూరు చేసిన లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్ లలిత గారు ,డాక్టర్ రాఘవ శర్మ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాంబాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు భక్తవత్సలం రావు, పొన్నూరునియోజకవర్గ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..



యడ్లపాడు జూలై 28 (లక్ష్యం న్యూస్):: మండల పరిధిలోని తిమ్మాపురంవద్ద బైపాస్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయాలవ్వగా ఒక వ్యక్తి చనిపోయినట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు. ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన దోప్పలపూడి హనుమ కృష్ణశాస్త్రి (26) బీటెక్ పూర్తి చేసి కేరళలో ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తూ అద్దంకిలో తన స్నేహితుని వివాహ నిమిత్తం అతని స్నేహితులైన చందు, రాజపుత్ దిలీప్ కుమార్ (బుల్లెట్ యజమాని) లతో కలిసి అద్దంకి తన స్నేహితుని వివాహ నిమిత్తం వెళ్లి తిరిగి వస్తూ తిమ్మాపురం వద్ద వాహనం అదుపుతప్పి డివైడర్ ని ఢీకొట్టారని తెలిపారు. హనుమత్ కృష్ణశాస్త్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చందు గవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూన్నారని, అతని పరిస్థితి కూడా విషమంగా ఉందని, అలాగే దిలీప్ కుమార్ సిటీ మల్టీస్పెషల్టి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని అతని పరిస్థితి కూడా విషమంగా ఉందని ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు. హనుమత్ కృష్ణశాస్త్రి తండ్రి నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## జన విజ్ఞాన వేదిక, లాలూ దాదాసాహెబ్ సేవా సమితి ఆధ్వర్యంలో డా. సి. నారాయణరెడ్డి జయంతి కార్యక్రమం..



చిలకలూరిపేట జులై 29 (లక్ష్యం న్యూస్)పట్టణంలోని ఆర్ వి ఎస్ సి వి ఎస్ హైస్కూల్ లో జనవిజ్ఞానవేదిక మరియు లాలూ దాదా సాహెబ్ సేవాసమితి ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా.సి.నారాయణరెడ్డి జయంతి కార్యక్రమం జరిగింది. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తంగళ్ళ సుధాకర హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ.సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. నారాయణరెడ్డి రాసిన కావ్యలగురించి ఆయన వివరించారు. ఆయనరాసిన గజళ్ళు, ప్రపంచ పదులు పాడి వినిపించారు. బాలసాహితీవేత్త జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ సి.నారాయణరెడ్డి 3వేలకు పైగా సినిమా పాటలు రాశారన్నారు. బాలగేయలు కూడా అనేకం రాశారన్నారు. తెలుగుజాతి మనది, భారత మాతకు జేజేలు వంటి దేశభక్తి పాటలు రాసి పిల్లల కు దేశభక్తి ఉద్బోధించారు. తొలుత సి.నారాయణ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా పాఠశాల గ్రంథాలయానికి 3వేల రూపాయల విలువైన బాలసాహిత్య గ్రంథాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో లాలూ దాదా సాహెబ్ సేవాసమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, ఆర్యవైశ్య కళ్యాణ మంటపం ప్రధాన కార్యదర్శి చేవూరి కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు

## చింతలపూడి, కసుకర్రు గ్రామాలలో పొలం పిలుస్తుంది... ఎం ఏ ఓ.

పొన్నూరు జులై 29 (లక్ష్యం న్యూస్) పొన్నూరు మండల పరిధిలోని కసుకర్రు, చింతలపూడి గ్రామలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించుట జరిగినది మండల వ్యవసాయ అధికారి %=%. వెంకటేశ్వరావు పాల్గొని రైతులకు పలు సూచనలు చేసినారు ప్రస్తుతం వరి నాట్లు వేయి పొలములో భూసార పరీక్షలను అనుసరించి ఎరువులు వినియోగించవలెనని సూచించినారు ఎకరాకు 50 కేజీలు డిఏపి ఎరువు యూరియా 25 కేజీలు కలిపి దమ్ములో వెయవలెనని చెప్పినారు లేదా నాటిన ఐదు రోజులు లోపు చల్లవలెనని చెప్పినారు కౌలు రైతులు సిసిఆర్సి కార్డులు తీసుకొని పంట నమోదు చేయించుకొనవలెని దీని ద్వారా పంట నష్టం నమోదు మరియు పంటల భీమా చేయించవచ్చునని సూచించినారు అన్నదాత సుఖీభవ పథకం కింద ఈ కేవైసీ చేయించవలసిన రైతులు తప్పనిసరిగా



త్వరితగతిన చేయించుకొనవలెనని వ్యవసాయ అధికారి సూచించినారు పంటల బీమా గురించి రైతులకు వరి పైరకు ఎకరాకు 800/ చెల్లించి రూ 40000/ వరకు పంట బీమా రక్షణ పొందవచ్చని చెప్పినారు పాత పొన్నూరు పశు వైద్య శాల డాక్టర్ షైనీ రైతులకు పెయ్య దూడల పెంపకం గురించి మాట్లాడుతూ 6 నెలలోపు దూడలకు నులిపురుగులు మందు వాడవలనని చెప్పినారు దీని ద్వారా దూడలు త్వరగా ఆరోగ్యకరంగా పెరిగి త్వరగా ఎదకు వస్తాయని చెప్పినారు సమికృత దాణా రాయితీపై రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమము నందు వ్యవసాయ విస్తరణ అధికారి ఐ. శ్రీకాంత్ మరియు వ్యవసాయ సహాయకురాలు పి దుర్గమ్మ,డి షకీనా మరియు ఎంపీఈఓ సురేష్ బాబ, రెండుగ్రామాల రైతులు పాల్గొన్నారు...

## రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న చంద్రబాబు సంకల్పం..

**- తాను చేసిన విధ్వంసాన్ని సరిచేస్తూనే, ఆర్థిక కష్టాలను అధిగమిస్తూ చంద్రబాబు ప్రజలు మెచ్చేలా పాలన చేయడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నాడు: ప్రత్తిపాటి.**

**- మానసిక రోగం ఎక్కువయ్యే చివరకు చంద్రబాబు సింగపూర్ పర్యటనపై దుష్ప్రచారం చేసే స్థితికి జగన్ దిగజారాడు : ప్రత్తిపాటి**

**- ఏపీ ప్రభుత్వంతో సింగపూర్లోని ప్రతిష్టాత్మక సంస్థలు చేసుకుంటున్న ఒప్పందాలు.. ఆ దేశ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల సానుకూలత జగన్ కు కనిపించడం లేదా?**

చిలకలూరిపేట జూలై 29 (లక్ష్యం న్యూస్): అసలు ఎప్పటికీ, ఎవరూ బాగుచేయని విధంగా రాష్ట్రాన్ని తాము నాశనం చేసినా.. చంద్రబాబు, కూటమిప్రభుత్వం తిరిగి ఏపీ పునర్నిర్మాణం దిశగా వడివడిగా అడుగులు వేయడాన్ని జగన్ అండ్ కో జీర్ణించుకోలేకపోతున్నారు. తాము సృష్టించిన ఆర్థికలోటును భర్తీ



చేస్తూ, ప్రజలు మెచ్చేలా సంక్షేమపథకాలు అందిస్తూ, మరోవైపు రాష్ట్రాభివృద్ధికి కీలకమైన పెట్టుబడులు సాధించేందుకు, కంపెనీలను ఆకర్షించేందుకు చంద్రబాబు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తుండటాన్ని జగన్ భరించలేకపోతున్నాడు. తనకున్న మానసిక రోగం రోజురోజుకీ ఎక్కువైపోతూ, ఆయన ప్రశాంతంగా ఉండలేకపోతున్నాడు. ఆ భరించలేని ప్రవర్తనతోనే చంద్రబాబు గొప్ప సదుద్దేశంతో చేపట్టిన సింగపూర్ పర్యటనపై తన అవినీతి మీడియాలో, వైసీపీవారితో బురద జల్లిస్తున్నాడు. చంద్రబాబు కృషి ఫలించి, సింగపూర్ పర్యటన ఫలప్రదమై రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే ప్రజలు తన కుట్ర రాజకీయాలను నమ్మరన్న దుర్బుద్ధితోనే జగన్ దుష్ప్రచారానికి తెగబడ్డాడు. సింగపూర్ ప్రభుత్వం, ఆ దేశ పారిశ్రామికవేత్తలు, వ్యాపారదిగ్గజాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు వెల్లడించే అంశాలు, రాష్ట్రంలోని అవకాశాలు, వనరుల వినియోగంపై పూర్తి సానుకూలత వ్యక్తం చేస్తూండటం నిజంగా రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమైతే, జగన్ కు, వైసీపీకి మాత్రం మింగుడుపడని అంశం.

జగన్ కు శిరోభారం... వైసీపీకి రాజకీయ సమాధి....

జగన్ ఎన్ని కుట్రలేసినా.. కుయుక్తులు పన్నినా గత ఎన్నికలలో ప్రజలు ఆయన్ని నమ్మలేదు. ఐదేళ్ల రాక్షసపాలనకు అంతంపలికి భారీ మెజారిటీతో కూటమిపార్టీలను గెలిపించి, జగన్ ను కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారు. ప్రజలు పచ్చగా ఉంటే, రాష్ట్రం సుభిక్షంగా ఉంటే చూసి తట్టుకోలేని తన విపరీత మనస్తత్వం తనకే చేటు చేస్తుందని జగన్ గ్రహించలేకపోతున్నాడు. చంద్రబాబు సంకల్పం, పట్టుదల ముందు జగన్ దుర్మార్గపు రాజకీయం నిలవదు. రాష్ట్రాభివృద్ధే తన లక్ష్యంగా.... ప్రజల కష్టాల తొలగింపే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్న చంద్రబాబును ఎవరూ అడ్డుకోలేరు. కూటమిప్రభుత్వం ఏడాదిలో అందించిన సుపరిపాలనతోనే జగన్ కు ఏకధారగా కన్నీళ్లు వస్తున్నాయి. మిగిలిన నాలుగేళ్లలో చంద్రబాబు చేసే అభివృద్ధి.. ప్రజలకు అందించే విలువైన సంక్షేమంతో జగన్ కు భరించలేని శిరోభారం, ఆయన పార్టీ రాజకీయంగా సమాధి కావడం తథ్యం." అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

## బాలికలకు నిత్యవసరాలు పంపిణీ...



మంగళగిరి జూలై 29(లక్ష్యం న్యూస్)కాజ టోల్గేట్ వద్ద ఎస్కేసీవీ చిల్డ్రన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుపుతున్న ఆమోదిని గర్ల్స్ హోమ్ లో అనంతపురం జిల్లా, నేలకోట తండాకు చెందిన గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శంకర్ షాలిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి బాలికలకు నిత్యవసరాలను పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు భూక్యా షాలిని చేతుల మీదుగా బాలికలకు నిత్యవసరాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. శంకర్ నాయక్, గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్యలను స్థాపించి చదువు, సమీకరించు, సాధించు అనే నినాదంతో పేద గిరిజనులకు విద్య ద్వారా వారి బ్రతుకుల్లో మార్పులు వస్తాయని ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో నాయక్ గిరిజనుల అభివృద్ధికి మరింత కృషి చేస్తూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు పీ దుర్గా నాయక్, బొక్కా అగస్టిన్, ఆవుకు గోపి చందు, మైనార్టీ నాయకులు షేక్ బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.

## గంబూసియా చేపలతో దోమలకుచెక్

**మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయినరాధిక రమేష్**

తెనాలి జూలై 29(లక్ష్యం న్యూస్) పట్టణములోనిస్థానిక చినరావూరు సత్యనారాయణ పార్కు నందు మలేరియా, ఫైలేరియా శాఖల సహకారంతో మునిసిపల్ కమిషనర్ వల్లూరు మహాలక్ష్మీపతిరావు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ముువ్వాఏసుబాబు కలిసి పార్కులోని చెరువులో. గంబూసియా చేపలను మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధికరమేష్ విడుదల చేశారు.ఈ సందర్భంగా తాడి బోయినరాధికరమేష్ మాట్లాడుతూ నిల్వనీటిలో దోమలు గుడ్లు పెట్టడం ద్వారా అభివృద్ధి చెంది తద్వారా పెద్ద దోమలుగా తయారవుతాయని, ఈ దోమలు వివిధ రకాలైన వివిధ రకాల వ్యాధుల వ్యాప్తికి కారణం అవుతాయని తెలిపారు. అటువంటి నిల్వనీటిలో ఈగంబూసియా విడుదల చేయడం వలన అవి దోమ లార్వాలను తినడం వలన పెద్ద దోమలఉత్పత్తి తగ్గిపోతుందని తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. తెనాలి పట్టణంలో గల వివిధ



నీటి కుంటలలో చెరువులలో ఈ గంబూసియా విడుదల చేయడమైనదని తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ వల్లూరు మహాలక్ష్మిపతిరావు మాట్లాడుతూ ఎటువంటి రసాయనిక పదార్థాలు వినియోగించకుండా జైవిక విధానంలో గంబూసియా విడుదల చేయడం వలన దోమల ఉత్పత్తిని తగ్గించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ చేపలు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు. జీవిస్తాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ముువ్వ యేసుబాబు పట్టణసబ్ యూనిట్ అధికారి శ్రీకంత ఉమాకాంత్,గ్రామీణ సబ్ యూనిట్అధికారివంగల పున్నారెడ్డి,ఆరోగ్య విస్తరణాధికారిఅందెబాలచంద్రమౌళి ఎస్ హెచ్ఐ జి.రవికుమార్ మలేరియా సూపర్వైజర్స్ సిబ్బంది సానిటరీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అనధికార లే-అవుట్లు ప్లాటుల క్రమబద్దీకరణ

తెనాలి జులై29(లక్ష్యం న్యూస్)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అనధికార లే-అవుట్లు, ప్లాటుల క్రమబద్దీకరణ పథకము 2020 ను పొడిగించుచూ సవరణ ఉత్తర్వులు జారీ చేసియున్నారు. ఈ పథకము క్రింద రాష్ట్రములో 30-06-2025 ముందు వేసిన అనధికార లే-అవుట్లు ప్లాటులు నిర్ణీత అపరాధ రుసుము మరియు 14శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు చెల్లించి క్రమబద్ధీకరించుకొనుటకు అవకాశం కల్పించారని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతిరావు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ వివరాలువెల్లడించారు.అనుమతించబడిన లైసెన్సుడు సర్వేయర్లు, లైసెన్సుడు ఇంజనీర్లు, లైసెన్సుడు స్ట్రక్చరల్ ఇంజనీర్లు, ఆర్కిటెక్టు లచే అనధికార లే అవుట్ లో ఉన్న మీ స్థలముల ప్లానులు తయారు చేయించుకొని, అపరాధ రుసుములో 50 శాతం లేదా 10 పదివేల రూపాయలకు తగ్గకుండా చెల్లించి జూలై 26 వతేదీ నుంచి 90 రోజుల లోపు అనగా అక్టోబర్ 24 వ తేదీ లోపు సంబంధిత యాజమాన్యపు హక్కు పత్రములు మరియు ప్లానులతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనవాలని, కార్యాలయ సిబ్బంది తనిఖీ చేసిన తదుపరి మిగిలిన అపరాధ రుసుము మరియు 14శాతం ఓపెన్ స్పెస్ చార్జీలు చెల్లించి మీ స్థలములను



క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. యల్.ఆర్.యస్.2020 పథకములో అప్లికేషనులు దాఖలు చేసి పెండింగ్ లో ఉన్న అప్లికేషనులను అర్జీదారులు బ్యాలన్స్ ఫీజులు, అవసరమగు డాక్యుమెంటులను దాఖలు చేసిక్రమబద్ధీకరించుకోవాలన్నారు.క్రమబద్ధీకరణ చేసుకోని అనధికార లేఅవుట్లు ప్లాటులలో ఏ విదమైన భవన నిర్మాణ అనుమతులు ఇవ్వబడవని, అనధికార లే-అవుట్లు ప్లాటుల వివరాలను అమ్మకము, కొనుగోలులకు వీలు లేకుండా అన్ని సబ్ రిజిస్ట్రారు కార్యాలయములలో నిషేధిత భూముల రిజిష్టరుల నందు నమోదు చేయబడును మరియు విద్యుత్, నీటి సరఫరా, డ్రైయినేజ్ అండ్ సూవరేజ్ కనెక్షన్ లు ఇవ్వబడవని తెలిపారు.నోటిఫికేషన్ తేదీ నుండి 45 రోజుల లోపు దరఖాస్తుదారుడు పూర్తి రుసుము చెల్లించిన యెడల అపరాధ రుసుములో 10శాతం రాయితీ లభించునని,నోటిఫికేషన్ తేదీ నుండి 45 రోజుల తరువాత 90 రోజుల లోపు దరఖాస్తుదారుడు పూర్తి రుసుము చెల్లించిన యెడల అపరాధ రుసుములో 5శాతం రాయితీ లభించునని, ప్లాటు యజమానులకు 14శాతం ఓపెన్ స్పిస్ చార్జీలలో 50శాతం రాయితీ లభిస్తుందని,రైల్వే,రక్షణ శాఖల నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ అవవసరం లేదని,అనధికార లే-అవుట్లు వేసిన డెవలపర్లు లేదా భూమి యజమాన్లు లేదా నాన్ లే- అవుట్ స్థల యజమానులు ముందుగా వారి యొక్క అనధికార లే-అవుట్ లోని అన్ని ప్లాటుల వివరములు తెలియచేయు లే-అవుట్ ప్లానులను వెంటనే సంబందిత పురపాలక కార్యాలయము నందు స్వయంగా,ప్రతినిధి ద్వారా అందచేయాలన్నారు. అనధికార లే-అవుట్లు,ప్లాటుల యజమానులు వారి ప్లాటులను క్రమబద్ధీకరించుకొనుటకు ఆన్ లైన్ నందు అక్టోబర్ 24వ తేదీ లోపు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొని క్రమబద్ధీకరించు కోవాలని తెలిపారు.వివరాలకు తెనాలి పురపాలక సంఘ కార్యాలయము, టౌన్ ప్లానింగ్ విభాగమును సంప్రదించ వచ్చునని కమిషనర్ తెలిపారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం 30 జూలై 2025

# వేద స్కూల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం



చిలకలూరిపేటజులై 29(లక్ష్యం న్యూస్):: వేద స్కూల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు మరియు ఉపన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ సి సి విద్యార్థులు మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నినాదాలతో సెమినార్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ పెర్సీ స్వరూప . కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతి సంవత్సరం జూలై 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటాం దీని ఆంతర్యము ఏమిటంటే ప్రకృతి మీద ఆధారపడే మానవుడు తన భౌతిక అవసరాల కోసం ప్రకృతిని నాశనం చేయడం తద్వారా మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాడు . వీటన్నిటికీ కారణము మన అవసరాల కోసము విచ్చలవిడిగా వాహనాలను ఆడటం వ్యవసాయ రంగంలో రసాయన కెరువులు క్రిమిసంహార మందులు అధికంగా ఉపయోగించడం పారిశ్రామిక రంగంలో వచ్చిన వ్యర్థపదార్థాలు నీటిని గాలిని భూమిని కలుషితం చేయటం వల్ల ఈ ప్రకృతి నాశనం అవుతుంది అనే సత్యాన్ని మనము తెలుసుకున్నప్పుడే మన జీవితము సుఖ అనే సత్యాన్ని మరువకూడదు అని తెలిపారు అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్యదీప్తి విద్యార్థులను ఉద్దేశించి తెలుపుతూ విశ్వములో జీవరాశుల మొనగడకు మూలాధారం పంచభూతాలైన భూమి గాలి నీరు నింగి నిప్పు నేల వీటిని స్వార్థ ప్రయోజనాల కోసం కలుషితం చేసి తాను తీసిన గోతిలో తానే పడి నాశనం అవుతున్నాడు. అంటే పారిశ్రామికీకరణ పేరుతో పట్టణీకరణ పేరుతో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి అనే పేరుతో ప్రకృతిని నాశనం చేస్తున్నాడు చేస్తే అది మనలను రక్షిస్తుంది అనే సత్యాన్ని మరిచిపోతున్నాడు అని తెలిపారు పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ ప్రతి సంవత్సరము జూలై 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటాం అందులో భాగంగా ఈరోజు కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించారు ప్రకృతి పరిరక్షణ అనేది మాటలతో చేతల్లో చూపించి సాధించాలి అని తెలిపారు. అలాగే మన పాఠశాల ప్రిన్సిపాల్ పి. డేనియల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రకృతి పరిరక్షణ అనేది సమిష్టి కృషి వలన సాధ్యమవుతుంది అంటే అందరూ కలిసి చేయవలసిన పని దానికనుగుణంగా మనము మన జీవన విధానాన్ని మార్చుకోవాలి అంటే మనమందరము పరిరక్షణ కోసము ఉద్యమించాలి . వాటిలో భాగంగా ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సౌర విద్యుత్తు వాహనాలు వాడాలి, అలాగే వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలి, ప్రజల అవసరాలకు పవన విద్యుత్తు సౌర విద్యుత్ ద్వారా అధిగమించాలి .భూగర్భ జలాల పెరుగుదలకు ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యంగా చెట్లను నాటాలి. నీటిని వృధా చేయకుండా ప్రతిబొట్టును పొదుపు చేసుకునే అలవాటు చేసుకోవాలి .అడవులను నరకటం తగ్గించాలి ..వీటన్నిటికన్నా కూడా పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి. బాగా అర్థమయ్యేటట్లుగా వాటిని పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాలి. రోడ్ల వెంట చెట్ల పెంపకం చేయాలి .గ్రామ ప్రాంతాలలో చెరువు గట్టుమీద ,చేల గట్ల మీద చెట్లను పెంచే అలవాటును చేసుకోవాలి ..ప్రతి ఇంటికి ఒక చెట్టు ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంట అనే నినాదం గట్టిగా గుర్తు వచ్చేటట్లుగా ప్రభుత్వము బాధ్యతలు తీసుకోవాలి. అని తెలియజేశారు .అలాగే ప్రసార సాధనాల ద్వారా అనగా టీవీలలో రేడియోలో ప్రజలకు అవగాహన కలిగించేట్లుగా కార్యక్రమాలు రూపొందించాలి. .ఈ కార్యక్రమంలో పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ మరియు ప్రిన్సిపాల్ పి,.డేనియల్ ,శ్రీలక్ష్మి అలాగే యోగ ఉపాధ్యాయులు వేదాంతం పార్థసారథి ,వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ , ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు జులై28వ తేదీ అనగా సోమవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు మరియు ఉపన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్సిసి విద్యార్థులు మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నినాదాలతో సెమినార్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ పెర్సీ స్వరూప . కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతి సంవత్సరం జూలై 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటాం దీని ఆంతర్యము ఏమిటంటే ప్రకృతి మీద ఆధారపడే మానవుడు తన భౌతిక అవసరాల కోసం ప్రకృతిని నాశనం చేయడం తద్వారా మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాడు . వీటన్నిటికీ కారణము మన అవసరాల కోసము విచ్చలవిడిగా వాహనాలను ఆడటం వ్యవసాయ రంగంలో రసాయన కెరువులు క్రిమిసంహార మందులు అధికంగా ఉపయోగించడం పారిశ్రామిక రంగంలో వచ్చిన వ్యర్థపదార్థాలు నీటిని గాలిని భూమిని కలుషితం చేయటం వల్ల ఈ ప్రకృతి నాశనం అవుతుంది అనే సత్యాన్ని మనము తెలుసుకున్నప్పుడే మన జీవితము సుఖ అనే సత్యాన్ని మరువకూడదు అని తెలిపారు అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్యదీప్తి విద్యార్థులను ఉద్దేశించి తెలుపుతూ విశ్వములో జీవరాశుల మొనగడకు మూలాధారం పంచభూతాలైన భూమి గాలి నీరు నింగి నిప్పు నేల వీటిని స్వార్థ ప్రయోజనాల కోసం కలుషితం చేసి తాను తీసిన గోతిలో తానే పడి నాశనం అవుతున్నాడు. అంటే పారిశ్రామికీకరణ పేరుతో పట్టణీకరణ పేరుతో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి అనే పేరుతో ప్రకృతిని నాశనం చేస్తున్నాడు చేస్తే అది మనలను రక్షిస్తుంది అనే సత్యాన్ని మరిచిపోతున్నాడు అని తెలిపారు పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ ప్రతి సంవత్సరము జూలై 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటాం అందులో భాగంగా ఈరోజు కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించారు ప్రకృతి పరిరక్షణ అనేది మాటలతో చేతల్లో చూపించి సాధించాలి అని తెలిపారు. అలాగే మన పాఠశాల ప్రిన్సిపాల్ పి. డేనియల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రకృతి పరిరక్షణ అనేది సమిష్టి కృషి వలన సాధ్యమవుతుంది అంటే అందరూ కలిసి చేయవలసిన పని దానికనుగుణంగా మనము మన జీవన విధానాన్ని మార్చుకోవాలి అంటే మనమందరము పరిరక్షణ కోసము ఉద్యమించాలి . వాటిలో భాగంగా ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సౌర విద్యుత్తు వాహనాలు వాడాలి, అలాగే వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలి, ప్రజల అవసరాలకు పవన విద్యుత్తు సౌర విద్యుత్ ద్వారా అధిగమించాలి .భూగర్భ జలాల పెరుగుదలకు ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యంగా చెట్లను నాటాలి. నీటిని వృధా చేయకుండా ప్రతిబొట్టును పొదుపు చేసుకునే అలవాటు చేసుకోవాలి .అడవులను నరకటం తగ్గించాలి ..వీటన్నిటికన్నా కూడా పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి. బాగా అర్థమయ్యేటట్లుగా వాటిని పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాలి. రోడ్ల వెంట చెట్ల పెంపకం చేయాలి .గ్రామ ప్రాంతాలలో చెరువు గట్టుమీద ,చేల గట్ల మీద చెట్లను పెంచే అలవాటును చేసుకోవాలి ..ప్రతి ఇంటికి ఒక చెట్టు ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంట అనే నినాదం గట్టిగా గుర్తు వచ్చేటట్లుగా ప్రభుత్వము బాధ్యతలు తీసుకోవాలి. అని తెలియజేశారు .అలాగే ప్రసార సాధనాల ద్వారా అనగా టీవీలలో రేడియోలో ప్రజలకు అవగాహన కలిగించేట్లుగా కార్యక్రమాలు రూపొందించాలి. .ఈ కార్యక్రమంలో పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ మరియు ప్రిన్సిపాల్ పి,.డేనియల్ ,శ్రీలక్ష్మి అలాగే యోగ ఉపాధ్యాయులు వేదాంతం పార్థసారథి ,వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ , ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి కే .దేవదాస్



నకరికల్లు జులై 29. (లక్ష్యం న్యూస్) నకరికల్లు మండలంలోని నరసింగపాడు మరియు త్రిపురాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కే. దేవదాస్ " పొలంపిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి సాగులో వ్యవసాయ శాఖ వారు సిఫార్సు మేరకే రసాయనిక ఎరువులను వినియోగించాలని, నత్రజని 36%ఎస్త్ర%, భాస్వరం24%ఎస్త్ర%, పొటాష్ 16%ఎస్త్ర% పోషకాలు నిచ్చే రసానిక ఎరువులను యూరియా(80%ఎస్త్రం%) డి ఏ. పీ( 50%ఎస్త్రం% )లేదా సింగిల్ సూపర్ ఫాస్ట్(75%ఎస్త్రం% పొటాష్(40%ఎస్త్రం%) ఎరువుల రూపంలో ఎకరా వరి పంటకు వినియోగించాలని రైతులకు తెలియపరిచారు. పంటల బీమా ఖరీఫ్ -2025 సంబంధించి ప్రధానమంత్రి పసల భీమా యోజన పథకం( %ూవీఖీదీ% ) మిర్చి మరియు కంది పంటలను జులై ఆఖరిలోపు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని తెలియజేశారు. అలాగే వరి పంట గురించి ఆగస్టు 15 లోపు ఇన్సూరెన్స్ చేసుకోవాలని రైతులకు తెలియజేశారు , కందిపంట ఒక ఎకరాకు పంటల బీమా మొత్తం 20000 రూపాయలు, రైతు వారి వాటా ఒక ఎకరాకు 0.2% అనగా ఎకరాకు 40/-, ఎండు మిరపకు ఒక ఎకరాకు బీమా మొత్తం 90 వేల రూపాయలు రైతు వాటా ఎకరాకు 0.4% అనగా 360 /-, వరి పంట ఒక ఎకరాకు బీమా మొత్తం 40 వేల రూపాయలు ఎకరాకు రైతు వారి వాటా 0.4% అనగా 80/- . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ (%ూ×జ% ) ద్వారా ప్రవేశపెట్టబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం( %ఔదీజ×ూ% ) ద్వారా ఒక ఎకరం పత్తి పంట బీమా మొత్తం 38 వేల రూపాయలు, రైతు వాటా ఒక ఎకరాకు 1900 రూపాయలు చొప్పున చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులకు తెలియపరిచారు. పత్తి పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుటకు 31- 07బి2025 చివరి తేదీ. రైతులకు తెలియపరిచారు. అధిక, అల్ప, ఉష్ణోగ్రత, అధిక వర్షాల వల్ల నష్టం, ఉష్ణోగ్రతలలో మార్పు మొదలైన అంశాలలో పంట నష్టం జరిగినప్పుడు బీమా వర్తిస్తుంది.రైతులు తమ పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటుజిరాక్స్ లు, క్రాపు కల్టివేషన్ సర్టిఫికెట్లు తీసుకువెళ్లి కామన్ సర్వీస్ సెంటర్ సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ ముస్తాక్ ఆయా గ్రామాల నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పంటల భీమా చేయించండి-పోట్ల నరసింహారావు



జులై 29.కారంపూడి (లక్ష్యం న్యూస్)జులై 31 వ తారీఖుతో పంటల భీమా గడువు ముగుస్తున్నందున రైతులందరూ వెంటనే పంటల భీమా కొరకు నమోదు చేసుకోవాలని కోరారు. ఈరోజు ఒప్పిచర్ల లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ మండలంలోని పంటలు సాగుచేసే రైతులందరూ వెంటనే పంటలభీమా చేయించుకోవాలని తెలిపారు. దీనికి రైతులు మిరప పంటకు-360 చెల్లిస్తే - భీమా పరిహారం 90000,కందులు - 40 చెల్లిస్తే - భీమా పరిహారం 20000. వరి పంటకు - 80 - చెల్లిస్తే భీమా పరిహారం 40000. ప్రత్తి పంట కు ఎకరానికి కట్టాల్సిన ప్రీమియం 1900/- .... భీమా పరిహారం %=ం. 38000/- %భీమా అందించడం జరుగుతున్నది. భీమా చెల్లించవలసిన చివరి తేదీ జూలై 31 (ప్రత్తి, మిరప మరియు కందులు), వరి పంటకు చివరి తేదీ ఆగష్టు 15. దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు: పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, పంట నమోదు ధ్రువీకరణ పత్రం, కౌలు రైతుదారులకు కౌలు రైతు కార్డు. ఈ కావున ఈ పథకాన్ని అందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో పాత వస్త్రాలు వితరణ.



నరసరావుపేట జులై 29 (లక్ష్యం న్యూస్)::ానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మానవతా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివ పార్వతి వారి ద్వారా పాత వస్త్రాలను సేకరించి మానవతా సభ్యులు ఆధ్వర్యంలో కైండ్నెస్ ఆఫ్ వాల్ నరసరావుపేట నిర్వాహకులు జి చంద్రపాల్ కి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు చేతులమీదుగా పాత వస్త్రాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ... మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నరసరావుపేట శాఖ ఇటీవల ప్రారంభించడం జరిగిందని. ఈ కార్యక్రమంలో భాగంగా పాత వస్త్రాలను సేకరించి అవసరమైన పేదవాళ్లకు అందించాలని ఆలోచనతో ఈ యొక్క వస్త్ర వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు అలానే రాబోవు రోజుల్లో మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమంలో పాల్గొంటు నారని తెలిపారు. అనంతరం కైడ్నెస్ ఆఫ్ వాల్ నిర్వాహకులు చంద్రపాల్ మాట్లాడుతూ తాను సేవా కార్యక్రమంలో గత 20 సంవత్సరాల నుంచి నరసరావుపేటలో పాత వస్త్రాలు సేకరించి అవసరమైన పేదవారికి అందజేయడమే కాక నా వృత్తి ఉద్యోగ విరమణ తర్వాత ప్రతి గవర్నమెంటు స్కూల్లో ప్రతిరోజు విద్యార్థులకు రెండు గంటలపాటు ఉచితంగా క్లాసులు బోధిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సేవాభావంతో పాత వస్త్రాలను సేకరించి మాకు అందజేయడం జరిగిందని తెలిపారు ఈ యొక్క వస్తానని అవసరమైన పేదవాళ్లకు అందజేస్తానని చంద్రపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాకినేని హరిబాబు, కోయ రామారావు, కథం నాగజ్యోతి, పాశం నాగేశ్వరరావు, సాదు హనుమంతరావు, పోక శ్రీనివాసరావు, బాబు, చేగు వెంకటేశ్వరావు, చిలుక వీరయ్య, శ్రీనివాసరెడ్డి, అప్పారావు, చంద్రరెడ్డి, స్వర్ణ నాగరాజు మరియు మానవతా స్వచ్ఛంధ సేవ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# కొండరాళ్ల ను అక్రమంగా రవాణా చేస్తున్న లారీలు పట్టివేత



యడ్లపాడు జూలై 29 (లక్ష్యం న్యూస్):మైనింగ్ శాఖ అనుమతులు లేకుండాయడ్లపాడులోని గృహలక్ష్మి, ప్రజ్ఞ స్టోన్ క్రషర్ ల నుండి కొండరాళ్లను రవాణా చేస్తున్న లారీలను పట్టుకున్నట్లు జిల్లా మైనింగ్ ఏడీ నాగిని మంగళవారం తెలిపారు. క్వారీ యజమాన్యంపై కేసులు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న లారీలను స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు

# జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన సదస్సు



బాపట్ల జూలై 29 ( లక్ష్యం న్యూస్)జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు, శక్తి బృందాలు సంయుక్తంగా జిల్లాలోని పాఠశాలల/కళాశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి, సైబర్ నేరాల గురించి, శక్తి యాప్ ఉపయోగాల గురించి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి, మహిళా సంబంధిత చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించే వారి నుండి రక్షణ కల్పించాలంటే ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ అనే దాని గురించి బాలికలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థినులకు అర్థమయ్యే రీతిలో డెమో ప్రదర్శించి సరైన మరియు అసహజ స్పర్శల మధ్య తేడాను వివరించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు బ్యాడ్ టచ్ చేయటానికి ప్రయత్నిస్తే వెంటనే ఉపాధ్యాయులకు గాని, తల్లిదండ్రులకు గాని, పోలీస్ వారికి గాని తెలియజేస్తే వారికి వెంటనే సాయం అందుతుందన్నారు. సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ గేమ్స్, మోసపూరిత లింకులు, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం వంటి సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, డిజిటల్ భద్రతపై జాగ్రత్తలు తెలియజేశారు. డ్రగ్స్ వినియోగించడం వలన శారీరక, మానసిక ఆరోగ్యంపై చూపే దుష్ప్రభావాలు, భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరించారు. మహిళలపై వేధింపులు, లైంగిక దాడులు, బాల్యవివాహాల నిరోధక చట్టాలు వంటి అంశాలపై చట్టపరమైన సమాచారం అందించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణ సహాయం పొందే సాధనంగా "శక్తి యాప్" ను వివరించారు. శక్తి యాప్ ఏ విధంగా ఉపయోగించాలి, ఏ విధంగా ఇన్స్టాల్ చెయ్యాలి అనే విషయాలను వివరించడమే కాకుండా శక్తి యాప్ ను ఎలా పని చేస్తుందో అందరికీ అర్థమయ్యే విధంగా %ూూ SOS % విధానాన్ని పోలీస్ అధికారులు వివరించారు.

# ప్రజా సంక్షేమం సిపిఐ తోనే సాధ్యం : సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు




మాచర్ల : జూలై 29 మంగళవారం (లక్ష్యం న్యూస్) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులంతా ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఐ కొమెర వీరాస్వామి భవన్ లో మంగళవారం కేతావత్ రంగనాయకులు, షేక్ సైదా అధ్యక్షతన జరిగిన మాచర్ల ఏరియా 16వ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కరువైందన్నారు. కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు మోడీ ప్రజలపై లక్షల కోట్లు పన్నుల రూపంలో భారాన్ని మోపుతున్నాడన్నారు. మోడీ చేతిలో సీఎం చంద్రబాబు, మాజీ సీఎం జగన్ కీలుబొమ్మలుగా మారారన్నారు. అనాదిగా వెనుకబడిన పల్నాడు ప్రాంతంపై సీఎం చంద్రబాబు దృష్టి సారించాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చినప్పుడే ప్రజలకు ప్రభుత్వాలపై విశ్వాసముంటుందన్నారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. సిపిఐ కుటుంబ సభ్యులంతా ప్రజల పట్ల విశ్వాసంతో ఉంటూ, ప్రజా సమస్యలపై స్పందించాలన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేయాలన్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు జంగాల అజయ్ కుమార్ మారుతి వరప్రసాదరావు మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. పంటలకు మద్దతు ధర లభించకపోవడంతో రైతులు పొరుగు రాష్ట్రాలకు వలస వెళుతున్నారన్నారు. జీఎస్టీ, విద్యుత్తు చార్జీల పేరిట లక్షల కోట్లు ప్రజల నుండి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. నాడు ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన నేటి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇప్పుడు మోడీతో కుమ్మక్కవ్వడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. యేటా 15% ఇంటి పన్నులు పెంచటంలో అర్థం లేదన్నారు. నిస్వార్థ పాలన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తోనే సాధ్యమన్నారు. సందర్భంగా వందలాది మంది కార్మికులతో చేపట్టిన ర్యాలీ, రైల్వే గేట్ నుండి పార్టీ కార్యాలయం వరకు సాగింది. ముందుగా పార్టీ కార్యాలయం ముందు సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏరియా కార్యదర్శిగా మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, కమిటీని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమెర వెంకట్రావు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు నర్రా రంగస్వామి, మాచర్ల, దుర్గి మండలాల కార్యదర్శులు ఎం బాబురావు, కాలా శివయ్య, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

బుధవారం 30 జూలై 2025

## మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ కే. శ్రీనివాసరావు

నరసరావుపేట జులై 29 (లక్ష్యం న్యూస్)::మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధ్యక్షతన కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో జిల్లా మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గుర్తించిన గంజాయి హాట్‌స్పాట్‌లపై పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల్లో ఉన్న అనుమానిత వ్యక్తుల నివాస ప్రాంతాలను అధికారులు తనిఖీ చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో అసంపూర్తిగా నిర్మించిన భవనాలు, ఖాళీగా వదిలివేసిన భవనాలలో కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. పిట్ ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదై, ఎక్కువ మొత్తంలో గంజాయి సరఫరా చేస్తూ లేదా అమ్ముతూ దొరికిన వారి ఆస్తులు జప్తు చేస్తామన్నారు. మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు స్కూళ్లస్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు అన్ని విద్యా సంస్థలలో ఈగిల్ క్లబ్‌లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. డీ-అడిక్షన్ సెంటర్లు పునరావాస సహాయం కోసం అవుట్‌రీచ్ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.ఏరియా హాస్పిటల్ నందు ఉన్న డీ-అడిక్షన్ సెంటర్ కొత్తగా ఏర్పాటైన డీ-అడిక్షన్ సెంటర్లో అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. మాత జ్ఞానమ్మ డీ-అడిక్షన్ సెంటర్ ను సైకియాట్రిస్ట్ గారు నెలకు రెండు సార్లు విజిట్ చేయాలన్నారు. మాదక ద్రవ్య దుర్వినియోగ నిర్మూలన లో బాధ్యతాయుతమైన అన్ని శాఖలు మరియు స్టేక్ హోల్డర్లు సమన్వయంతో చురుకుగా పాల్గొనాలన్నారు. మాదక ద్రవ్యాల పై అవగాహన ఇంటర్ - డిపార్ట్‌మెంటల్ సహకారంతో వీలైనన్ని ఎక్కువ అవగాహన కార్యక్రమాల ద్వార విద్యార్థులు మరియు ప్రజలలో మాదక ద్రవ్యాల వాళ్ళ కలిగే నష్టాలపై చైతన్యం కలిగించడం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కలువ రవీంద్ర,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ రవి, ఏం. ప్రసూన, డి సి హెచ్ ఎస్, జి పి ఎస్ రాజు, సైకియాట్రిస్ట్,డి.ఈ.ఓ ఆఫీసు అధికారి కే ఏం ఏ హుస్సేన్,ఏ.డి :డి.వి.ఈ.ఓ ఆఫీసు అధికారి, డి ఎస్. వెంకటేశ్వర రావు, ఏ.జి.అండ్ ఏం.సి, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమాదికారి ఏం. ఉమాదేవి,జిల్లా పంచాయత్ అధికారి, ఎస్.వి.నాగేశ్వర నాయక్, డి.సి.జి.ఎస్.డబుల్యూ ఎస్ అధికారి ఏ.పి గోపిరెడ్డి, జిల్లా డ్రగ్ ఇన్స్ పెక్టర్ సునీత, స్పెషల్ బ్రాంచ్ ఎస్బీ ఇన్స్ పెక్టర్, శరత్ బాబు,ఈగల్ సెల్ మెంబెర్ షైక్. సుభాని పాల్గొన్నారు.

## మాచర్ల నూర్ భాషా సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



షేక్ సైదుఖాశిం (అధ్యక్షులు) షేక్ అన్వర్ (పధాన కార్యదర్శి) షేక్ మౌలాలి (టెజర్)

మాచర్ల : జూలై 29 మంగళవారం (లక్ష్యం న్యూస్)మాచర్ల పట్టణ నూర్ భాషా సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో సభ్యుల ఏకగ్రీవ సమ్మతితో కొత్త కార్యవర్గం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా షేక్ నాసర్ వలి(రైస్), షేక్ సైద్ హుస్సేన్. గౌరవ అధ్యక్షుడిగా నియమించారు.షేక్ సైదు హుస్సేన్. నూర్ భాష క్వాజి (నాయబ్)గా నియమించారు.గౌరవ సలహాదారులుగా షేక్ కొదాన్, షేక్ బాదన్ భాయ్, షేక్ రషీద్, షేక్ ముర్తిజాలి సేవలందించనున్నారు.నూతన కార్యవర్గంలోఅధ్యక్షుడిగా షేక్ సైదుఖాశిం,ప్రధాన కార్యదర్శిగా షేక్ అన్వర్ అక్తర్,ట్రెజరర్‌గా షేక్ మౌలాలి (హోటల్)ఉపాధ్యక్షుడిగా షేక్ మదీన్,సంయుక్త కార్యదర్శిగా చిన్న ఇమాంసాఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ సైదుఖాశిం మాట్లాడుతూ %-% "నూతన కార్యవర్గంపై సభ్యుల చూపిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తాం. సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం. సభ్యుల సహకారంతో అభ్యున్నత దిశగా నడిపించేందుకు శక్తి మేరకు శ్రమిస్తాం" అని తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ ఇమ్మడిశెట్టి అంకమ్మ రావు ఆదర్శప్రాయుడు: తాండ్ర సాంబశివరావు నివాళులు





బాపట్ల జూలై 29 ( లక్ష్యం న్యూస్)బాపట్ల పట్టణం, ఇమ్మడిశెట్టిపాలెంకు చెందిన మాజీ కౌన్సిలర్ ఇమ్మడిశెట్టి అంకమ్మ రావు అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మరణించారు. ప్రజాప్రతినిధిగా ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.తాండ్ర సాంబశివరావు, అంకమ్మ రావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌన్సిలర్‌గా అంకమ్మ రావు ప్రజలకు ఎంతో సేవ చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

ఈ నివాళులర్పణ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సీనియర్ నాయకులు చాపల సుబ్రహ్మణ్యం, మొఖమటం శ్రీనివాసరావు, పిన్నిబోయిన నాగరాజు, ఇమ్మడిశెట్టి విశ్వనాథ్, మిరియాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సముద్ర తీరం...అభివృద్ధికి ముఖ ద్వారం





### పోర్టులు, పోర్టు ఆధారిత పరిశ్రమలు,షిప్ బిల్డింగ్ యూనిట్లు, టూరిజంలో అవకాశాలు

### అవకాశాలు పుష్కలం- వచ్చి వినియోగించుకోండి

### సింగపూర్ సీఈఓల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

సింగపూర్, జులై 29 : సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ కంపెనీల సీఈఓలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలను వివరిస్తూ... రాష్ట్రంలో సుదీర్ఘతీరప్రాంతం ఏపీకి అతిపెద్ద వనరు అని ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్రంలో మారిటైం ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పనపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ప్రణాళికల్లో భాగంగా..తాము పోర్టుల నిర్మాణం, పోర్ట్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ఈ మేరకు పక్కా ప్రణాళికలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో 1053 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం వెంబడి 6 ఆపరేటింగ్ పోర్టులు ఉన్నాయని...మరో నాలుగు కొత్త పోర్టులు రానున్నాయని వెల్లడించారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించాలనేది ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించడంతో పాటు డ్రై పోర్టు నిర్మాణం వంటి వాటిపై ఆలోచనలు చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. ఇన్ లాండ్ వాటర్ వేస్ ద్వారా కూడా సరుకు రవాణా చేపట్టేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు. దీంతోపాటు టూరిజానికి పెద్ద పీట వేస్తున్నామని.. ఈ ప్రణాళికల్లో భాగంగా క్రూయిజ్ టూరిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

తీర ప్రాంతం... పెట్టుబడులకు గమ్యస్థానం

రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉండడాన్ని తాము ఓ అవకాశంగా మలుచుకునేందుకు అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. తమ రాష్ట్రానికి ప్రకృతి ఇచ్చిన వరాన్ని రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన వనరుగా మార్చుకునేలా ఆలోచనలు చేస్తున్నామని సీఎం చెప్పారు. షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణానికి కూడా ఏపీలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని స్పష్టం చేశారు. దీని ద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరగడానికి ఉపయోగ పడుతుందని చంద్రబాబు చెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు ప్రణాళికతో వస్తే...అన్ని రకాలుగా సహకరిస్తామని సీఎం చెప్పారు. శ్రీ సిటీకి దగ్గర లోనే 5 పోర్టులు అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈస్ట్ కోస్ట్ ప్రాంతంలో కొత్త పోర్టులతో అనేక అవకాశాలు వస్తాయనే అంశాన్ని సీఈఓల దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. తీర ప్రాంతంలో పెట్టుబడులకు ఇది సరైన సమయమని...ప్రభుత్వ పాలసీలు పరిశీలించాలని.. ప్రోత్సాహకాలు ఇస్తామని చంద్రబాబు వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ఏపీలో అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడిదారులకు సహకరిస్తామని.. వారి పెట్టుబడికి ఎలాంటి నష్టం ఉండదని సీఎం భరోసా ఇచ్చారు. పాపులేషన్ ఇన్ ఇండియా, బిజినెస్ ఇన్ ఇండియా, గ్రోన్ ఇన్ ఇండియా అనే విషయాన్ని గుర్తించాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పరిశ్రమల ప్రతినిధులతో నిత్యం అందుబాటులో ఉంటారని...పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తల కోసం సహకరించేందుకు సిద్దంగా ఉంటారని సీఎం చెప్పారు. అనుమతులు ఆలస్యం అయ్యే ప్రసక్తి ఉండదని.. ఆలస్యమైతే డీమ్డ్ టుబి విధానాన్ని కూడా అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగపూర్ దేశ అధ్యక్షుడు, మాజీ ప్రధానితో సీఎం చంద్రబాబు భేటీ





సింగపూర్, జూలై 29 : సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్ తో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఏపీ సింగపూర్ ప్రభుత్వాలు కలిసి వివిధ రంగాల్లో పనిచేసే అంశంపై చర్చించారు. ఈ పర్యటనతో ఏపీలోని వివిధ రంగాల్లో సింగపూర్ తో కలిసి పనిచేసేలా కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టు అయ్యిందని ఆ దేశ అధ్యక్షుడు షణ్ముగ రత్నంతో ముఖ్యమంత్రి చెప్పారు. నాలెడ్జి ఎకానమీ, మౌలిక సదుపాయాల కల్పన , సెమికండక్టర్లు, అమరావతి అభివృద్ధి , అర్బన్ ప్లానింగ్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యంతో ముందుకు వెళ్లే అంశాలపై ఇరువురు నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు. ఇక సింగపూర్ మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్ తో సమావేశమైన సీఎం చంద్రబాబు.. భారత్ -సింగపూర్ ల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యేందుకు తమ పర్యటన ఉపకరిస్తుందని అన్నారు.





# హంద్రీనీవాకు జలకళ



### సీమ ప్రజల మోముల్లో సంతోషం

### 3850 క్యూసెక్కుల నీరు తరలించే పనులు పూర్తి

### హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పురోగతిపై

### వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి రామా నాయుడు

అమరావతి, జూలై 29 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : రాయలసీమ జీవనాడి అయిన హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీరు తరలించే పనులు పూర్తయినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనుల పురోగతి పై ఆయన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో పూర్తి చేయలేని ఈ పనులను తాము సంవత్సరం వ్యవధిలో పూర్తి చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు.

హంద్రీనీవా ఫేజ్-2 లో కూడా 3850 క్యూసెక్కులు తరలించేందుకు హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పూర్తి కావొచ్చాయని ఆయన వివరించారు. హంద్రీనీవా కాలువ కృష్ణాజలాలతో నిండుగా ప్రవహిస్తుంటే రాయలసీమ ప్రజలు హారతులతో స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల పురోగతి విషయంలో సకాలంలో స్పందించనందుకు ఇద్దరు ఈఈలకు మెమోలు జారీ చేయాలని మంత్రి నిమ్మల ఆదేశించారు.వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్ లో లైనింగ్, బెంచింగ్ పనులు ఆలస్యం కాకుండా 2026 జూన్ కల్లా పూర్తయ్యేలా పనులు చేయాలని అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులను ఆదేశించారు. వెలిగొండ ఫీడర్ కెనాల్, లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులకు వెంటనే టెండర్లు పిలవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పూర్తికాని వెలిగొండను జాతికి అంకితం అంటూ గత పాలనలో జగన్ మోసం, దగా చేశాడన్నారు. మనం వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు న్యాయం చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో అన్నారు.

ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి సాయి ప్రసాద్, అడ్వైజర్ ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఈ ఈ లు, ఏజెన్సీల ప్రతినిధులు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 25 నుండి వారం రోజుల పాటు స్మార్టు రేషన్ కార్డుల పంపిణీ

### రాష్ట్ర ఆహార.. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




అమరావతి, జులై 29 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : వచ్చే నెల 25 నుండి 31 వ తేదీ వరకూ వారం రోజుల పాటు స్మార్టు రేషన్ కార్డులను పంపిణీ చేయున్నామని రాష్ట్ర ఆహార..పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ స్మార్టు రేషన్ కార్డులను రాష్ట్రంలోని 1,45,97,486 మందికి ఉచితంగా పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోను స్థానికి శాసన సభ్యులు, జిల్లా స్థాయిలో మంత్రులు, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో సభలు నిర్వహించి ఈ స్మార్టు కార్డులను పంపిణీ చేయనున్నామన్నారు. దేశంలోనే ప్రప్రధమంగా 96.05 శాతం మేర రేషన్ కార్డుల కెవైసి ని పూర్తి చేసి దేశంలోనే రాష్ట్ర ప్రధమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఐదు సంవత్సరాల్లోపు, 80 సంవత్సరాలు పైబడిన మొత్తం 11,47,132 మంది కెవైసి చేయాల్సిన పనిలేదన్నారు. రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు రాష్ట్ర వ్యాప్తంగా 16,08,612 దరఖాస్తులు రాగా వాటిలో 15,32,758 దరఖాస్తులను సానుకూలంగా పరిష్కరించడం జరిగిందని, కేవలం 4.72 శాతం దరఖాస్తులను మాత్రమే తిరస్కరించడం జరిగిందన్నారు .ఈ ప్రక్రియ ద్వారా నూతనంగా 9,87,644 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని, వీరితో కలుపుకుని లబ్ధిదారుల సంఖ్య 4,29,79,897 కు చేరుకోవడం జరిగిందన్నారు. వీరిలో 2,68,23,200 మందికి కేంద్ర ప్రభుత్వం, 1,61,56,697 మందికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. తద్వారా రాష్ట్రంలో రైస్ కార్డుల సంఖ్య 1,45,97,486 కు చేరుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న పాత రేషన్ కార్డుల విదానాన్ని డిజిటలైజ్ చేసి స్మార్టు కార్డులు జారీచేసేందుకు ప్రభుత్వం ఎంతో కసరత్తు చేయడం జరిగిందన్నారు. భద్రత, జవాబుదారితనం, పారదర్శకతతో కూడిన విధంగా డెబిట్, క్రెడిట్ కార్డు తరహాలో ఈ స్మార్టు కార్డులను రూపొందించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాన్ సూచనల మేరకు స్మార్టు కార్డులపై రాజకీయ నాయుకుల ఫొటోలు ఏ మాత్రం లేకుండా కుంటుంబ పెద్ద యొక్క ఫొటోతో పాటు సభ్యులు పేర్లు అన్ని ఆ కార్డులో పొందుపర్చడం జరిగిందన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా డైనమిక్ కీ రిజిస్టరుతోని అనుసందానం చేయడం జరిగిందని తద్వారా ట్రాన్సాక్షన్ జరుగగానే సెంట్రల్ ఆఫీసులో నమోదు అయ్యే విధంగా ఈ కార్డును రూపొందించామన్నారు. ఈ క్యూఆర్ కోడ్ స్మార్టు కార్డులు అమల్లోకి వచ్చిన తదుపరి రాష్ట్ర వ్యాప్తంగానున్న 26,796 రేషన్ షాపుల్లో ప్రతి నెలా 1 నుండి 15 వ తేదీ వరకు ఉదయం 8.00 గంటల నుండి మద్యాహ్నం 12.00 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు రేషన్ సరుకులు పంపణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అయితే 65 సంవత్సరాలు పైబడిన వృద్దులకు, ప్రభుత్వం పింఛన్లు పొందే దివ్యాంగులకు 26 నుండి 30 వ తేదీ వరకు వారి ఇంటి వద్దే రేషన్ సరుకులను గత మూడు మాసాల నుండి పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. ఏఎస్ఆర్ జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని తానే స్వయంగా ఆ జిల్లాలో పర్యటించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నూతన స్మార్టు రేషన్ కార్డులను లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గత ఏడాది నవంబరులో జరిగిన దీపావళి నుండి ప్రారంభించిన దీపం-2 పథకం విజయవంతంగా అమలు చేయడం జరుగుచున్నదన్నారు. మొదటి విడతలో 97.59 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేసి రూ.764 కోట్ల రాయితీ సొమ్మును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ప్రారంభమైన రెండో విడతలో ఇప్పటి వరకూ 93.46 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేసి రూ.747 కోట్ల రాయితీ సొమ్మును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. మరో రూ.35 కోట్లు అడ్వాన్సుగా ఆయిల్ కంపెనీల వద్దే ఉన్నట్లు తెలిపారు. రెండో విడత క్రింద ఇంకా సిలిండర్లు పొందనివారంతా ఈ నెలాఖరులోపు పొందాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు రాయితీ సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేసే ప్రక్రియను ప్రారంభించేందుకై ఎన్.టి.ఆర్., కృష్ణా జిల్లాల్లో పైలెట్ ప్రాజక్టును అమలు చేయడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో దాదాపు 4,281 మంది లబ్ధిదారులను గుర్తించి, నేరుగా వారి స్మార్టు ఫోన్ నుండే గ్యాస్ ఏజన్సీలకు చెల్లింపు జరిగే విధంగా పంజాబ్ నేషన్ బ్యాంక్ డిజిటల్ వాలెట్ విధానాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ 1,384 మంది ఈ విదానాన్ని ఉపయోగించుకున్నారని, 2,580 మంది సంబందిత యాప్ ను డౌన్లోడ్ చేసుకోవడం జరిగిందన్నారు. మూడో విడత కూడా పూర్తి అయిన తదుపరి ఈ విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు పర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంత భారీ మొత్తంలో లావాదేవీలు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటి వరకూ కేవలం 4,516 ట్రాన్జాక్షన్లు మాత్రమే ఫెయిల్ అయ్యాయని, మరో 86 వేల నాన్ ట్రాన్సఫర్బుల్ ఖాతాలను గుర్తించడమైందన్నారు. సంబందిత లబ్ధిదారులు అందరూ వారి బ్యాంకు ఖాతా నెంబర్లు, ఫోన్ నెంబర్లను ఒకసారి చెక్ చేసుకోవాలన మంత్రి కోరారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# లక్షద్వీప్‌లో పగడపు దిబ్బల నాశనం..!



1998 నుండి భారతదేశంలోని లక్షద్వీప్‌లోని 50 శాతం పగడపు దిబ్బలు కనుమరుగయ్యాయని 24 సంవత్సరాల అధ్యయనంలో తేలింది. ప్రపంచ స్థాయిలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.. ఇది పగడపు దిబ్బల అదృశ్యం మాత్రమే కాదు, ఆర్థిక వ్యవస్థ, సహజ సమతుల్యత, పర్యావరణ వ్యవస్థ మనుగడకు కూడా సంబంధించిన ఆందోళనకర అంశంగా చెబుతున్నారు.%గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలు భూమిపైనే కాదు, మహాసముద్రాలలో కూడా కనిపిస్తున్నాయి. పెరుగుతున్న సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, బలమైన అలలు పగడపు దిబ్బలు ధ్వంసమయ్యేందుకు కారణమవుతున్నాయి. 1998 నుండి భారతదేశంలోని లక్షద్వీప్‌లోని 50 శాతం పగడపు దిబ్బలు కనుమరుగయ్యాయని 24 సంవత్సరాల అధ్యయనంలో తేలింది. ప్రపంచ స్థాయిలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.. ఇది పగడపు దిబ్బల అదృశ్యం మాత్రమే కాదు, ఆర్థిక వ్యవస్థ, సహజ సమతుల్యత, పర్యావరణ వ్యవస్థ మనుగడకు కూడా సంబంధించిన ఆందోళనకర అంశంగా చెబుతున్నారు.లక్షద్వీప్ తీరంలో కనిపించే రంగురంగుల పగడపు దిబ్బల కారణంగా అది ఒక ప్రసిద్ధ పర్యాటక కేంద్రం. అక్కడ అలాంటి దిబ్బలు చాలా ఉన్నాయి. వాటి ఉనికికే గ్లోబల్ వార్మింగ్ ముప్పు ఏర్పడింది. 1998- 2022 సంవత్సరా మధ్య లక్షద్వీప్‌లో పగడపు దిబ్బలు 37.24 శాతం నుండి 19.6 శాతానికి తగ్గాయని 'డైవర్సిటీ అండ్ డిస్ట్రిబ్యూషన్' జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం తెలిపింది.పగడాలు అనేవి మృదువైన సముద్ర జీవులు. ఇవి దాదాపు ఒక అడుగు ఎత్తు వరకు పెరుగుతాయి. ఈ జీవులు తమ నివాసం కోసం నీటిలో గూళ్ళు నిర్మించుకుంటాయి. క్రమంగా, అలాంటి అనేక గూళ్ళు కలిసి రంగురంగుల పగడపు దిబ్బలను ఏర్పరుస్తాయి. పగడపు దిబ్బలతో కూడిన ద్వీపాలు కూడా ఏర్పడ్డాయి. ఇవి ఏర్పడటానికి వేల సంవత్సరాలు పడుతుంది.పగడాలు, ఆల్గే నీటిలో సహజీవనం చేస్తాయి. పగడాలు చాలా అందంగా చూసేందుకు ఎంతో ఆకర్షణీయమైన రంగులను కలిగి ఉండటానికి ఆల్గే ప్రధాన కారణం. పగడపు దిబ్బలు రంగురంగుల చేపలతో సహా 25 శాతం సముద్ర జీవులకు నిలయం. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా, పగడాలు ఆల్గేను వదిలివేస్తున్నాయి. దీని కారణంగా పగడాలు బలహీనంగా మారుతున్నాయి. వాటి రంగును కోల్పోతున్నాయి. ఇది ఇలాగే కొనసాగుతుండగా పగడపు దిబ్బలు క్రమంగా నాశనం అవుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఈ దిబ్బలు నాశనమైతే కేవలం పగడాలు మాత్రమే చనిపోవు. వాటిలో ఆశ్రయం పొందే అనేక రకాల సముద్ర జీవులు కూడా చనిపోతాయని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేశారు. పగడపు దిబ్బల నాశనాన్ని నివారించడం అనేది నిర్దిష్ట ప్రాంత ఆధారిత చర్యల ద్వారా మాత్రమే సాధించబడదని అంటున్నారు. ఇందుకోసం తగిన విధానాలను రూపొందించడం, పెద్ద ఎత్తున చర్యలను అమలు చేయడం తక్షణ అవసరం అంటున్నారు.ఉష్ణోగ్రత మార్పు, సముద్ర జలాల్లో మానవ జోక్యం అధికంగా ఉండటం, ఎల్ నినో ప్రభావం కారణంగా పగడపు దిబ్బలు చనిపోతున్నాయి. గత 30 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా అనేక పగడపు దిబ్బలు కనుమరుగయ్యాయి. భవిష్యత్తులోనూ ఇదే పరిస్థితి కొనసాగితే 2050 నాటికి మూడొంతుల దిబ్బలు కనుమరుగవుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.ప్రకృతి సమతుల్యతలో పగడాలు, పగడపు దిబ్బలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సముద్రంలో బలమైన అలలు, తుఫానులు సంభవించినప్పుడు ఈ పగడపు దిబ్బలు అలల శక్తిని గ్రహించి వాటి తీవ్రతను తగ్గిస్తాయి. అవి తీరప్రాంత కోతను నివారిస్తాయి. అవి పరోక్షంగా కోట్లాది మంది ప్రజల జీవితాలకు, జీవనోపాధికి సహాయపడతాయి. పర్యాటకం సహా వివిధ పరిశ్రమల ద్వారా వేల కోట్ల రూపాయల విలువైన టర్నోవర్‌ను సృష్టిస్తాయి. అవి అంతరించిపోవడం అనేది మానవాళికి హెచ్చరిక సందేశాన్ని పంపుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# బ్యాంకుకు వెళ్తున్నారా..?

# ఈ విషయాలు తెలుసుకోకుంటే ఇబ్బందులు తప్పవు




బ్యాంకుకు వెళ్లాలంటేనే చాలా మంది ఎందుకులే అని లైట్ తీసుకుంటారు. అక్కడి సిబ్బంది సరిగ్గా సమాధానాలు చెప్పకపోవడం, తర్వాత రావాలని చెప్పడం వంటివి జనాలకు చికాకు తెప్పిస్తాయి. కానీ కస్టమర్లకు కొన్ని హక్కులు ఉంటాయి. అవి తప్పక తెలుసుకోవాలి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

బ్యాంకు అనగానే.. అందరూ ఓ అభిప్రాయానికి వస్తారు.. అక్కడి సిబ్బంది సరిగ్గా రెస్పాన్స్ ఇవ్వరు.. వెళ్తే టైమ్ వేస్ట్ అని అనుకుంటారు. చాలా మంది వెళ్లడానికి వెనకాడతారు. బ్యాంకుకు వెళ్లి ఏదైన డౌట్లు అడిగినిప్పుడు కొన్ని సార్లు సిబ్బంది విసుక్కుంటారు. తర్వాత రండి అంటారు.. సరైన సమాధానం చెప్పరు. బ్యాంకులలో చాలా మందికి ఇలాంటి అనుభవం ఎదురూ ఉంటుంది. అయితే బ్యాంకు సిబ్బంది కస్టమర్లతో ఈ విధంగా ప్రవర్తించకూడదు. కస్టమర్ల కోసం ఆర్బీఐ కొన్ని కఠినమైన రూల్స్ రూపొందించింది. బ్యాంక్ ఉద్యోగులు కస్టమర్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటుంది.కస్టమర్లకు వారి హక్కుల గురించి సమాచారం లేకపోవడమే ఉద్యోగుల నిర్లక్ష్యానికి కారణమవుతుంది. ఒక బ్యాంకు ఉద్యోగి తప్పుగా ప్రవర్తిస్తే, కస్టమర్ నేరుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి ఫిర్యాదు చేయవచ్చు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు సైతం కంప్లైంట్ ఇవ్వొచ్చు. అప్పుడు మీ సమస్య వెంటనే పరిష్కారమవుతుంద. సమస్యను నేరుగా ఆర్బీఐకి దృష్టికి తీసుకెళ్లేముందు.. బ్యాంక్ మేనేజర్ లేదా నోడల్ ఆఫీసర్‌కు ముందు ఫిర్యాదు చేయవచ్చు.బ్యాంక్ కస్టమర్లు సమస్యల గురించి ఫిర్యాదులను గ్రీవెన్స్ సెల్‌లో నమోదు చేయవచ్చు. దాదాపు ప్రతి బ్యాంకుకు ఫిర్యాదుల పరిష్కార వేదిక ఉంది. ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకుంటారు. మీరు ఏ బ్యాంకు కస్టమర్ అయినా.. మీరు ఆ బ్యాంకు యొక్క కంప్లైంట్ రిడ్రెసెల్‌లో ఫిర్యాదు చేయవచ్చు. దీనితో పాటు టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా బ్యాంకు పోర్టల్‌లో కంప్లైంట్ చేయవచ్చు.మీరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగిపై బ్యాంక్ మేనేజర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ.. ఎటువంటి చర్య తీసుకోకపోతే.. మీరు నేరుగా బ్యాంక్ అంబుడ్స్‌మన్‌కు కంప్లైంట్ చేయవచ్చు. సంబంధిత బ్యాంకు నుండి 30 రోజుల్లోపు మీకు పరిష్కారం లభించకపోతే.. మీరు ఆర్బీఐ సీఎంఎస్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

ఎలా ఫిర్యాదు చేయాలి..?

ఫిర్యాదు దాఖలు చేయడానికి.. మీరు cms.rbi.org.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. వెబ్‌సైట్ హోమ్‌పేజీలో ఇవ్వబడిన ఫైల్ ఎ కంప్లైంట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ప్రత్యామ్నాయంగా, మీరు CRPC@rbi.org.in కు ఇమెయిల్ పంపడం ద్వారా బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. బ్యాంక్ కస్టమర్ ఫిర్యాదుల పరిష్కారం కోసం ఆర్బీఐ టోల్ ఫ్రీ నంబర్ 14448 కు కాల్ చేయవచ్చు. దీనిని సమస్యను పరిష్కరించడానికి ఉపయోగించవచ్చు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌తో, కస్టమర్లు బ్యాంకింగ్ సేవలలోని లోపాల గురించి మాత్రమే కాకుండా లావాదేవీల జాప్యం, యూపీఐ లావాదేవీ వైఫల్యాలు, రుణ సంబంధిత సమస్యల గురించి కూడా సులభంగా ఫిర్యాదు చేయవచ్చు.

## ఉత్తరాంధ్రలో 2 సీబీజీ ప్లాంట్ల నిర్మాణం



అమరావతి, జూలై 29 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : ఏపిలో ఉత్తరాంధ్రలో రెండు కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. విజయనగరం జిల్లా వంగర మండలం అరసాడలో 20 టన్స్ పర్ డే సామర్థ్యంతో పీవీఎస్ గ్రూప్, శ్రీకాకుళం జిల్లా జి.సగడాం మండలం శాంతవురిటిలో రామ్మోహన్ ఇండస్ట్రీస్ 15 టన్స్ పర్ డే సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. అలాగే నంద్యాల జిల్లా అవుకు వద్ద 800 మెగావాట్స్ సామర్థ్యంతో ఆర్‌వీఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టును నిర్మించనుంది.

## ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఉప ఎన్నికలు

### కొన్ని ఖాళీ స్థానాలకే మాత్రమే

అమరావతి, జూలై 29 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు సర్పంచ్ స్థానాలు ఖాళీగా ఉండటంతో, ఆయా స్థానాలకు మాత్రమే ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇప్పటికే జూలై 28న నోటిఫికేషన్ విడుదలైంది. అయితే, ఇది రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థానాలకు సంబంధించినది కాదు. కొద్ది మండలాల్లో మాత్రమే ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

ఎన్నికలు జరగనున్న ఖాళీ స్థానాలు ఇవే:

ఎంపీటీసీ %-% రామకుప్పం, కారంపూడి, విడవలూరు

జడ్పీటీసీ %-% పులివెందుల, ఒంటిమిట్ట

సర్పంచ్ %-% కొండపూడి, కడియపులంక

నామినేషన్ల తేదీలు: జూలై 30 %-% ఆగస్టు 1, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు: ఆగస్టు 12, ఫలితాల విడుదల: ఆగస్టు 14. సర్పంచ్ ఎన్నికలు: ఆగస్టు 10 (ఫలితాలు అదే రోజున). ఈ ఎన్నికలు ప్రత్యేకంగా కొన్ని ఖాళీగా ఉన్న స్థానాలకు మాత్రమే వర్తిస్తాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియ ఉండదని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## ఇన్‌కంటాక్స్ ప్రిన్స్‌పాల్ చీఫ్ కమిషనర్‌గా.. అనిల్ కుమార్ బాధ్యతల స్వీకరణ



అమరావతి, జూలై 29 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : ప్రిన్స్‌పాల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ ఫర్ ఏపీ %௨% తెలంగాణగా ఐఆర్ఎస్ అధికారి మోరంపూడి అనిల్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనిల్ కుమార్ స్వస్థలం ఏలూరు సమీపంలోని లింగపాలెం గ్రామం అయినప్పటికీ వీరి కుటుంబం విజయవాడలో స్థిరపడింది. ప్రస్తుతం కేరళ రాష్ట్ర ప్రిన్స్‌పాల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ హొదాలో ఆయన పనిచేస్తున్నారు. ఇంతకు ముందు వివిధ హొదాల్లో విజయవాడ, గుంటూరు, హైదరాబాద్, బెంగళూరు, ముంబాయిల్లో పనిచేశారు. 9 సంవత్సరాల తర్వాత ఒక తెలుగు వ్యక్తి ఈ పదవిలోకి రావటం రెండు తెలుగు రాష్ట్రలకు ఎంతో గర్వకారణం .

## కేరళ నర్స్ ఉరిశిక్ష రద్దు ఎపిసోడ్‌లో ట్విస్ట్

### ఉరిశక్ష రద్దును ధృవీకరించని ప్రభుత్వవర్గాలు



%యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ ఎపిసోడ్‌లో ట్విస్ట్ ఇది. హత్య కేసులో నిమిష ప్రియకు ఉరిశిక్ష రద్దు చేసేందుకు యెమెన్ ప్రభుత్వం అంగీకరించిందని వార్తలు వచ్చాయి. అయితే ఉరిశిక్ష రద్దును ప్రభుత్వవర్గాలు ధృవీకరించలేదు. ఈ వార్తలు సరికావంటుని విదేశాంగ శాఖ అధికారులు అంటున్నారు. నిమిష ప్రియ... %యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ ఎపిసోడ్‌లో ట్విస్ట్ ఇది. హత్య కేసులో నిమిష ప్రియకు ఉరిశిక్ష రద్దు చేసేందుకు యెమెన్ ప్రభుత్వం అంగీకరించిందని వార్తలు వచ్చాయి. అయితే ఉరిశక్ష రద్దును ప్రభుత్వవర్గాలు ధృవీకరించలేదు. ఈ వార్తలు సరికావంటుని విదేశాంగ శాఖ అధికారులు అంటున్నారు. నిమిష ప్రియ మరణశిక్షను రద్దయినట్లు భారత గ్రాండ్ ముఫ్తీ కాంతపురం అబూబకర్ ముస్లియార్ ఆఫీస్ సోమవారం ప్రకటించింది. అయితే ఈ ప్రకటనను కేంద్ర ప్రభుత్వ వర్గాలు తోసిపుచ్చాయి.వాస్తవానికి జూలై 16 నే నిమిష ప్రియకు ఉరిశిక్ష అమలు కావాల్సి ఉండగా.. భారత ప్రభుత్వ విజ్ఞప్తితో అది వాయిదా పడింది. అప్పట్నుంచి యెమెన్ అధికారులతో భారత ప్రభుత్వం చర్చలు జరుపుతూ కేసు పరిష్కారానికి ప్రయత్నించింది. భారత గ్రాండ్ ముఫ్తీ విజ్ఞప్తి మేరకు సూఫీ పెద్ద షేక్ హబీబ్.. సున్నీ లీడర్ అబూబకర్ కలిసి యెమెన్ ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ పరిస్థితుల్లో అత్యున్నత సమావేశంలో మతపెద్దలు తీసుకున్న చొరవతో ఉరిశిక్ష రద్దు అయినట్టు ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలను విదేశాంగశాఖ వర్గాలు తోసిపుచ్చాయి.కాగా, కేరళకు చెందిన నిమిష ప్రియ వృత్తి రీత్యా నర్సు. యెమెన్ దేశీయుడైన తలాల్ అబ్దో మహదీతో కలిసి ఆ దేశంలోనే క్లినిక్ ప్రారంభించింది. కానీ.. ఇద్దరి మధ్య విబేధాలు రావడంతో అతడు నిమిషపై వేధింపులకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో.. మరో వ్యక్తితో కలిసి అతడికి నిమిష మత్తు మందు ఇవ్వగా డోస్ ఎక్కువై మరణించారు. ఈ కేసులో ఆమెకు యెమెన్ ప్రభుత్వం ఉరిశిక్ష విధించింది. ఈ కేసులో ఉరిశిక్ష నుంచి నిమషను తప్పించేందుకు భారత్ ప్రయత్నిస్తుంది.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
బుధవారం 30 జూలై 2025

# రక్తం పీల్చేసే.. తలసేమియా!



రక్తం.. శరీరాన్ని నడిపిస్తుంది. రక్త ప్రసరణ నిరంతర ప్రక్రియ. శరీరం చేసే పని.. ఖర్చయిన రక్తాన్ని బట్టి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. కానీ.. కొందరు చిన్నపిల్లల్లో రక్తం నీళ్లు తాగినట్లే ఖర్చవుతుంది. ఉత్పత్తి కూడా మందగిస్తుంది. మరి బతికేది ఎట్లా? శరీరం పనిచేసేది ఎట్లా? నిరంతరాయంగా రక్తం ఎక్కించడం ఒక్కటే మార్గం. మే 8న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా దీని గురించి తెలుసుకుందాం!అవయవాలన్నీ సక్రమంగా పని చేయాలంటే రక్తం అవసరం. మానవ జీవక్రియలన్నీ రక్త ప్రసరణ ఆధారంగానే జరుగుతాయి. ఎర్ర రక్తకణాలైనా.. తెల్ల రక్తకణాలైనా సమాన స్థాయి లో ఉంటేనే ఆరోగ్యంగా ఉంటా రు. అయితే కొందరి శరీరంలో ఎర్ర కణాలు తగ్గుతాయి. అవసరమైనంత రక్తం ఉత్పత్తి కాదు. ఇదే తలసేమియా.

**ఏంటీ తలసేమియా?**

ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్తకణాల ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారు. మేనరికపు వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల వల్ల జన్యుపరంగా ఇది సంక్రమిస్తుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5% మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. 25% మంది పుట్టుకతోనే ఈ వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం ఉంది. మిగతా 25% మంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు. మరో 50% కేవలం వాహకులుగా మిగిలిపోవచ్చు. వీరికి పెద్దగా సమస్యలు ఉండవు. కానీ మరో వాహకుడి ద్వారా కలిగిన సంతానానికి మాత్రం తలసేమియా వస్తుంది.

**ఎన్ని రకాలు? తలసేమియా రెండు రకాలు.**

**1.ఆల్ఫా తలసేమియా ఇది రెండు రకాలు.**

హిమోగ్లోబిన్ హెచ్: ఎముకల సంబంధిత సమస్యలు వస్తాయి. నుదురు, దవడల వద్ద ఎముకలు పరిమాణానికి మించి పెద్దగా ఉంటాయి. బుగ్గలు పెరుగుతుంటాయి. కామెర్లు సోకి, చర్మం పసుపురంగులోకి మారిపోతుంది. కళ్లల్లోని నల్ల గుడ్డు పెద్దగా కనిపిస్తుంది. హైడ్రాప్స్ ఫెటలిస్: ఇది సోకిన శిశువులు జన్మించిన కొద్దిరోజులకే మరణిస్తారు. కొంతమంది గర్భంలోనే చనిపోతుంటారు. 2.బీటా తలసేమియా: ఇది మేజర్ తలసేమియా, ఇంటర్మీడియా తలసేమియా అని రెండు రకాలు. పిల్లలకు రెండేళ్ల వయస్సు రావడానికి ముందే మేజర్ తలసేమియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధివల్ల బీటా గ్లోబిన్ జన్యువులు ప్రభావితమవుతాయి. పిల్లల ప్రాణానికి ప్రమాదం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది సోకినవారికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. ఇంటర్మీడియా తలసేమియా తీవ్రత బీటా కంటే తక్కువగా ఉంటుంది.

**లక్షణాలు**

-తలసేమియా వ్యాధి సోకిన పిల్లల్లో లక్షణాలు ముందుగా బయటపడవు. కాస్త ఆలస్యంగా బయటపడుతాయి.
-ఈ వ్యాధి చిన్నారులలో మూడు నెలల వయస్సు నుంచి 18 నెలల వయస్సు మధ్య బయటపడుతుంది.
-ముఖం పీక్కుపోయి, బాల్యంలోనే ముడతలు పడినట్టుగా ఉంటుంది.
-తరచుగా అనారోగ్యాలు వస్తుంటాయి.
-ఆకలి సరిగా ఉండదు. మందకొడిగా ఉంటారు.
-శారీరక ఎదుగుదల కనిపించదు.
-పిల్లలు పాలిపోయినట్టుగా ఉంటారు. శరీర రంగులోనూ తేడా ఉంటుంది.
-కామెర్లు సోకి చర్మం పసుపు రంగులోకి మారుతుంది.
-కొన్నిసార్లు కళ్లల్లోని తెల్లగుడ్డు పసుపు రంగులో కనిపిస్తుంది.
-బొడ్డు భాగంలో వాపు ఉంటుంది.

**నిర్ధారణ ఎలా?**

తలసేమియా వ్యాధిని నిర్ధారించడానికి కొన్ని ముఖ్యమైన పరీక్షలు చేయాలి. దంపతులు, గర్భిణులకు హెచ్‌బీ, ఎ2 స్థాయి రక్త పరీక్షలు చేస్తారు. గర్భిణులకు సీవీసీ శాంపిల్ పరీక్షలు చేసి శిశువుకు తలసేమియా ఉందా లేదా? అన్న విషయం నిర్ధారిస్తారు. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫోరెసిస్ పరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఎర్ర రక్తకణాల్లో ఉన్న వివిధ కణజాలాలను వేరుచేస్తారు. వాటిలో విభిన్నంగా ఉన్న కణజాలాలను గుర్తిస్తారు.



**ఎలా వస్తుంది?**

ఆక్సీజన్‌ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ అందించే బాధ్యత హిమోగ్లోబిన్‌దే. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంతగా ఎముకల మూలుగల్లో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. కొన్నిసార్లు ఉత్పత్తయినా ఎక్కువకాలం నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు దారుణంగా పడిపోతాయి. అలా పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్‌ను కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది. తల్లిదండ్రుల్లో ఉండే జన్యుపరమైన లోపాల కారణంగా ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుంది. జన్యువుల్లో వ్యత్యాసాలు ఉన్నప్పుడు తలసేమియా వస్తుంది.

**జాగ్రత్తలు ఏంటి?**

-ఎట్టి పరిస్థితుల్లోనూ మేనరికపు వివాహాలు, రక్త సంబంధీకులు, దగ్గరి బంధువుల మధ్య వివాహాలు చేసుకోకూడదు.
-దూరపు సంబంధాలైనా వివాహానికి ముందుగానే రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.
-తలసేమియా ఉన్నట్టు రక్త పరీక్షల్లో తేలితే ముందే జాగ్రత్తపడే అవకాశం ఉంటుంది.
-తలసేమియా సోకిన వారికి రక్తం ఎక్కించిన ప్రతిసారీ ల్యూకో డిప్లీషన్ ఫిల్టర్లు వాడాలి.
-క్రమం తప్పకుండా దంత, గుండె, మూత్రపిండాల, క్యాల్షియం, ఫాస్పరస్ స్థాయిలను తెలిపే పరీక్షలు చేయిస్తుండాలి.
-వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అప్పుడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడు.
-తలసేమియా గల పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా చూసుకోవాలి.
-నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మందుల కోసం తప్పనిసరిగా ఖర్చు చేయాలి.

**చికిత్స ఏంటి?**

తలసేమియా వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. కొంతమందికి ప్రతి ఇరవైఒక్క రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించాలి. ఎముకల్లో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు. దీన్ని వైద్య పరిభాషలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. ఐతే.. తలసేమియా రోగులందరికీ ఇది చేయడం సాధ్యం కాదు. రక్తం ఎక్కించిన రోగుల్లో ఐరన్ సాధారణ స్థాయికి మించి ఉంటుంది. ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపుతుంది. అలాంటి రోగులు ఐరన్ కేలేషన్ థెరపీ చేయించుకోవాలి. ఈ థెరపీని ఇంజక్షన్ రూపంలో తీసుకోవాలి. శరీరంలో అదనంగా ఉన్న ఐరన్ కణాలను ఇది బయటకు పంపుతుంది.



# చిన్న వయసులో గుండె సమస్యలా..

**వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాల్సిందే!**

గుండె.. మానవుని శరీరంలో అత్యంత ప్రధానమైంది. పుట్టిన క్షణం నుంచీ అన్ని అవయవాలకూ నిరంతరం రక్తాన్ని పంపింగ్ చేస్తూనేఉంటుంది. ఒక్క క్షణమైనా విరామం లేకుండా.. మనిషి చనిపోయేంత వరకూ బాధ్యతలు నిర్వర్తించే ఏకైక అవయవం ఇదే. గుండె పనితీరుపైనే మనిషి జీవితకాలం ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో మనిషి జీవన శైలి కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దారి తప్పుతున్న జీవన విధానాన్ని సరిదిద్దుకోలేకపోతే గుండెకు గండమేనంటున్నారు నిపుణులు.

మారుతున్న కాలంతోపాటు మనిషి జీవన విధానం, ఆహారపు అలవాట్లలోనూ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మన జీవితాల్ని సుఖమయం చేయడానికి అందుబాటులోకి వస్తున్న ఆధునిక సౌకర్యాలు, అత్యాధునిక సాంకేతికత ప్రత్యక్షంగాను, పరోక్షంగాను గుండెకు గునపపు పోట్లు పొడుస్తున్నాయి. ఒకప్పుడు 60-70 ఏండ్లు నిండిన వారిలోనే కనిపించిన గుండె సమస్యలు నేడు పాతికేండ్ల యువతలో కూడా బయటపడుతున్నాయి. వయసు పైబడిన వారిలో హృద్రోగ సమస్యలకు ప్రత్యేకమైన కారణాలంటూ ఉంటాయి. కానీ చిన్న వయసులో ఇబ్బందిపెట్టే హృద్రోగాలకు మానవ తప్పిదాలే మూలమని హెచ్చరిస్తున్నారు వైద్యనిపుణులు. వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాలని సూచిస్తున్నారు.

**మానసిక ఒత్తిడి**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఏవైనా ఇబ్బందులు వస్తే కుటుంబ సభ్యులంతా కలిసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసేవారు. అనుభవ సంపన్నులైన పెద్దలు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ఎవరికివారు ఉన్నదానితో సంతృప్తి పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. న్యూక్లియర్ ఫ్యామిలీస్ పెరిగిపోతున్నాయి. ఏదైనా సమస్య వచ్చిపడితే చెప్పుకొని బాధపడటానికి, ఏదైనా పరిష్కారం అడగటానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. కెరీర్‌లో పోటీతత్వం అధికమైంది. ఫిట్ ఆర్ క్విట్.. రెండే మార్గాలు. మనుగడ కోసం పోరాడాల్సిందే. ఒత్తిడిని భరించాల్సిందే. ఆ ప్రభావం చదువుల మీదా పడుతున్నది. ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే అపసవ్య ధోరణి ఆరంభం అవుతున్నది.

**ఆ ఒక్కటే కాదు**

ప్రపంచ వ్యాప్తంగా గుండెపోటు మరణాలకు కార్డియో వాస్క్యులర్ డిసీజ్(సీవీడీ) ప్రధాన కారణమని చెబుతారు. కానీ అన్ని సందర్భాల్లోనూ సీవీడీ వల్లే గుండెపోటు వచ్చే అవకాశం తక్కువ. గుండె అనేది ఒక యంత్రం లాంటిది. అది పనిచేయడానికి వేర్వేరు విభాగాల సహకారం అవసరం. గుండెలోని నాలుగు ప్రధాన భాగాలకూ నిర్దిష్టమైన విధి విధానాలు ఉంటాయి.

**1. కండరాలు**

ఇవి పంపులా పనిచేస్తాయి. శరీరంలోని ఇతర భాగాలకు రక్తాన్ని సరఫరా చేసే శక్తిమంతమైన గూడ్సు బండిలా కూడా వ్యవహరిస్తాయి. ఈ కండరాలు బలహీనమైనప్పుడు గుండె విఫలం అవుతుంది.

**2. కవాటాలు**

గుండె గదిలో నాలుగు కవాటాలు ఉంటాయి. ఇవి తెరుచుకోవడం, మూసుకోవడం ద్వారా హృదయ స్పందన జరుగుతుంది. రక్తం ఒకే దిశలో ప్రవహించేందుకు ఈ కవాటాలు దోహదపడతాయి. తెరుచుకోవడం, మూసుకోవడం అనే ప్రక్రియ సరిగ్గా జరగకపోతే గుండె పనితీరుకు అవరోధం ఏర్పడుతుంది. ఎకో కార్డియోగ్రామ్(2డి-ఎకో), ఎంఆర్ఐ పరీక్షల ద్వారా గుండె కవాటాల పనితీరు, గుండె పంపింగ్ సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు.

**3.విద్యుత్ వ్యవస్థ**

గుండె కండరాలలోని సన్నని క్లిష్టమైన ఫైబర్స్ ద్వారా గుండె లోలోపల విద్యుత్ ప్రసరణ జరుగుతుంది. రక్తాన్ని పంపింగ్ చేసి.. బయటికి పంపడానికి ఈ విద్యుత్ ప్రసరణ వ్యవస్థ ఉపయోగపడుతుంది. అయితే, ప్రసరణలో ఏర్పడే అసాధారణ పరిణామాల్ని 'అరిత్మియా' అంటారు. ఈసీజీ పరీక్షల ద్వారా ఈ మార్పులను గుర్తించవచ్చు.

**4. రక్తప్రవాహ వ్యవస్థ**

గుండె బయటి ఉపరితలంపై రక్తనాళాల సమూహం ఉంటుంది. వీటినే కరొనరీ ధమనులు అంటారు. ఇవి గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేస్తాయి. ఈ రక్తనాళాల్లో లేదా ఇతర భాగాల్లో కొలెస్ట్రాల్ వంటివి పేరుకుని పోయినప్పుడు..రోగులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉంది.



**జీవనశైలి ప్రభావం**

సాధారణంగా గుండెపోటుకు రక్తపోటు, మధుమేహం ప్రధాన కారణాలని చెబుతారు. కానీ ఈ రెండు సమస్యలూ లేనివారికి కూడా గుండెపోటు వస్తున్నది. ప్రత్యేకించి, యుక్తవయసు వారిలోనూ హృద్రోగాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణాలు.. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడం.

**రక్తనాళాలు.. ధూమపానం**

పొగ తాగడం వల్ల రక్తం చిక్కబడుతుంది. ఫలితంగా గడ్డకట్టే తత్వం పెరిగిపోతుంది. మృదువుగా ఉండాల్సిన రక్తనాళాలు కఠినంగా మారుతాయి. రక్తపోటు పైపైకి లేస్తుంది. మంచి కొలెస్ట్రాల్ తగ్గి, చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. రోగి పీల్చిన పొగ నేరుగా రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల రక్తం తక్షణమే గడ్డకట్టిపోయి.. గుండెపోటు వచ్చే అవకాశాలు అధికం. ఇక పొగతాగని వారిలో.. ఇతరులు వదిలే పొగను పీల్చడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 20 శాతం వరకూ ఉంటుంది. ఈ పరిస్థితిని పాసివ్ స్మోకింగ్ అంటారు.

**రక్షణ కవచాలు..**

డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
ధూమపానం మానేయాలి.
తాజా పళ్ళు, కూరగాయలు తీసుకోవాలి.
తీపి, ఉప్పు, నెయ్యి తగ్గించాలి.
ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్ ఫుడ్ వద్దు.
బరువు పెరగకుండా చూసుకోవాలి.
వారానికి ఐదు రోజులు.. రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్ చేయాలి.
షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో పెట్టుకోవాలి.
తరచూ బీపీ పరీక్షించుకోవాలి.
మితిమీరిన వ్యాయామమూ వద్దు.
ఒత్తిడిని తగ్గించే యోగా, ధ్యానం తదితర మార్గాలు ఎంచుకోవాలి.
పాజిటివ్ దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఆనందంగా ఉండాలి.
ఏడాదికి ఒకసారైనా కంప్లీట్ బాడీ చెకప్ చేయించుకోవాలి.
కనీసం ఏడుగంటలు నిద్రపోవాలి. లేకపోతే, జీవ గడియారం తీవ్రంగా దెబ్బతింటుంది.
చిన్న చిన్న పనులకే ఆయాసంగా అనిపించడం, గుండె స్పందన వేగం పెరగడం.. తదితర సమస్యలు కనుక ఉంటే వైద్యులను సంప్రదించాలి.
ఆహ్లాదాన్ని కలిగించే అలవాట్లను పెంపొందించుకోవాలి.

**కొలెస్ట్రాల్‌తో తిప్పలు**

నాణ్యత లేని ఆహారం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. వ్యాయామం లేకపోవడంతో మంచి కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. ఈ అసమ తౌల్యం గుండెపోటుకు దారితీస్తుంది. నిజానికి, కొలెస్ట్రాల్ స్థాయిలో హెచ్చుతగ్గులు ఓ పట్టాన బయటపడవు. రక్త పరీక్షల ద్వారా మాత్రమే తెలుస్తాయి.

**ఆహారపు అలవాట్లు**

రోజురోజుకూ యువత ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. డీప్ ఫ్రై, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ .. ఫ్యాషన్ అయిపోయింది. దీనివల్ల బరువు పెరిగి కొలెస్ట్రాల్, షుగర్ స్థాయులు అధికం అవుతున్నాయి. అంతిమంగా గుండె సమస్యలకు దారితీస్తున్నాయి.

**శ్రమ లేకపోవడం**

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల మనిషి శారీరక శ్రమకు దూరమవుతున్నాడు. గతంలో మహిళలు ఇంటి పనుల్ని స్వయంగా చేసుకునేవారు. కానీ ఇప్పుడు పిండి రుబ్బడానికి, బట్టలు ఉతకడానికి, అంట్లు తోమడానికి కూడా యంత్రాలు వచ్చాయి. ఫలితంగా శారీరక శ్రమ తగ్గిపోయింది. పురుషుల విషయానికొస్తే.. ఆ రోజుల్లో వ్యవసాయమే ప్రధాన వృత్తి. భౌతికమైన శ్రమ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు కంప్యూటర్లు రాజ్యమేలుతున్నాయి. గంటల తరబడి ఒకే చోట కూర్చోవాల్సి వస్తున్నది. కదలికలు మందగించాయి. దీనివల్ల బీపీ, మధుమేహం దాపురిస్తున్నాయి. ఈ పరిస్థితి హృద్రోగాలకు దారితీస్తున్నది.

**అధిక బరువు, ఊబకాయం**

ఉండాల్సిన దానికంటే ఎక్కువ బరువు ఉన్నారంటే.. ఊబకాయానికి చేరువ అయినట్టే. దీన్ని బీపీ, మధుమేహం తదితర రుగ్మతలకు ప్రారంభ దశగా భావించాలి. ఎవరికైనా, బరువు హఠాత్తుగా పెరిగిపోదు. క్రమంగా అధికం అవుతూ వస్తుంది. ప్రారంభంలోనే దాన్ని నియంత్రించాలి.

**దురలవాట్లు**

ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా మారాయి. చాలామంది డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారు. చిన్నవయసు గుండెపోట్లకు ఇదో కారణం. మాదక ద్రవ్యాల ప్రభావంతో గుండె రక్తనాళాలు కుంచించుకుపోతాయి. గుండెకు రక్త సరఫరా మందగించి గుండెపోటుకు దారితీస్తుంది. అంటే, మన గుండెకు మనమే శత్రువులుగా మారుతున్నాం. మన జీవన విధానం, ఆహారపు అలవాట్లు గుండె పనితీరుకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

సగానికి సగం మంది.. అపసవ్య జీవన విధానం, అనారోగ్యకర ఆహారం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ తదితర దురలవాట్ల వల్లనే గుండె వ్యాధులకు గురవుతున్నారు. తప్పులను సరిదిద్దుకుంటే.. గుండెను భద్రంగా కాపాడుకోవచ్చు. ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని కాపాడితే ధర్మమూ మనల్ని కాపాడుతుంది. గుండెకూ ఈ పోలిక వర్తిస్తుంది. గుండెను మనం రక్షించుకుంటే, మనల్ని గుండె రక్షిస్తుంది.

# స్థానిక సమస్యలపై ప్రజల నుండి అందే ఫిర్యాదులపై దృష్టి....



**గుంటూరు లక్ష్యం న్యూస్ జులై 29::**గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో స్థానిక సమస్యలపై ప్రజల నుండి అందే ఫిర్యాదుల పరిష్కారం పట్ల అధికారులు శ్రద్ధగా ఉండాలని, ఫిర్యాదులను ర్యాండమ్ గా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులకు తెలిపారు. మంగళవారం పిజిఆర్ఎస్ కి అందిన ఫిర్యాదు మేరకు గోరంట్ల అన్నపూర్ణ నగర్, సరస్వతి కాలనీ తదితర ప్రాంతాలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు తమ స్థానిక సమస్యల పరిష్కారం కోసం అందించే అర్జీల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్య వైఖరితో ఉండడానికి వీలు లేదని, నేరుగా అర్జీదారులతో తామే మాట్లాడుతామన్నారు. అన్నపూర్ణ నగర్, సరస్వతి కాలల్లో మౌలిక వసతుల సమస్యలపై అందిన అర్జీని పరిశీలించి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిఈఈని ఆదేశించారు. అలాగే త్రాగునీటిని అన్ని ప్రాంతాలకు నిర్దేశిత సమయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నపూర్ణ నగర్ 5 వ లైన్ లో పెద్ద చెట్టుని అనుమతి లేకుండా నరికివేయడం గమనించి, స్థానికులపై ఆగ్రహం వ్యక్తం చేసి, తక్షణం వారిపై వాల్టా చట్టం మేరకు కేసు నమోదు చేసి, నోటీసులు ఇచ్చి, భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ఏడిహెచ్ ని ఆదేశించారు. సదరు ప్రాంతంలోనే మ్యాన్ హెూల్ రోడ్ లెవల్ కి కిందకు ఉండడం, సిసి రోడ్, డ్రైన్ వెంబడి గ్యాప్, నిర్మాణ వ్యర్ధాలు ఉండడం గమనించి తక్షణం మ్యాన్ హెూల్ ని పైకి నిర్మాణం చేయాలన్నారు. డ్రైన్, రోడ్లకు మధ్యలో గ్యాప్ లేకుండా, నిర్మాణ అనంతరం వ్యర్ధాలు తొలగించడం సంబంధిత కాంట్రాక్టర్ దే భాధ్యత అని, అందుకు తగిన విధంగా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు పిచ్చి మొక్కలతో నిండి, ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని, స్థల యజమానులను గుర్తించి,స శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలని, నోటీసులకు స్పందించని వారి స్థలలో జిఎంసి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, ఏసిపి రెహ్మాన్, డిఈఈ శ్రీనివాస్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

## సిఎస్ కె విజయ్ ఆనంద్



బాపట్ల జులై 29 ( లక్ష్యం న్యూస్) విద్యుత్ సరఫరా లో ప్రజలకు ఎటువంటి అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విద్యుత్ శాఖ అధికారులకు పలు సూచన చేశారు. బాపట్ల జిల్లాలో ఆర్ డి ఎస్ ఎస్ పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన ఫీడర్లు, బ్రేకర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం క్షేత్రస్థాయిలో నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తౌలుత సూర్యలంక రోడ్ లోని 33/11 కె.వి బాపట్ల టౌన్ -1 విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, మైక్రో కంట్రోలర్ల పనుల పురోగతిపై ఆయన విద్యుత్ శాఖ అధికారులను ఆరా తీశారు. ఉపకేంద్రం నిర్వహణపై పలు సూచనలు చేశారు, పాతబడిన ఇనుప స్తంభాలకు రంగులు వేయాలని సూచించారు. ఈ ఉప కేంద్రం నుండి బాపట్లలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా సమయంలో విద్యుత్ ఉపయోగం ఎక్కువ అవ్వటం వలన పటేల్ నగర్ ఫీడర్ లో 180 కేవీ లోడ్ పెరిగి విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నందున ఆ లోడ్ ను నియంత్రించుటకు పటేల్ నగర్, శృంగారపురం లలో విసిబి బ్రేకర్లను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ పనులను పూర్తి చేయుటకు 20 లక్షల 10 వేల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా 1.5 కిలోమీటర్ల విద్యుత్ లైన్ లను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఈ విధంగా చేయడం వలన ఒకే విద్యుత్ లైన్ పైన పడే భారాన్ని నియంత్రించడం జరిగిందని, దీనివలన విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉంటుందని ఆయన తెలిపారు. తదుపరి వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం మీదుగా జెసాయి పేట నుండి రామన్నపేట వరకు 33 కెవి ఫీడర్ పనులను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆరా తీశారు. కొత్తగా ఏర్పాటు చేసిన 6.5 కిలోమీటర్లు ఫీడర్ పనులకు గాను 75 లక్షలు ఖర్చు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఏపీ సీపీడీసీఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, జిల్లా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఈఈ లు, డీఈ లు, ఎఈ లు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం



నరసరావుపేట జులై 29 (లక్ష్యం న్యూస్)::కమిటీ చైర్మన్ పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ యాక్సిడెంట్స్ డేటాను పరిశీలించి ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని సూచించారు సంబంధిత శాఖలైనటువంటి రెవిన్యూ, రవాణా, %=ఒదీ%, నేషనల్ హైవేస్ మరియు ఆరోగ్య శాఖలు పోలీసు శాఖతో సమన్వయం తో పనిచేయాలని ఆయన కోరారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ,ఫోన్ మాట్లాడుతు డ్రైవ్ చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించేలా చూడాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీ యూ టర్న్ దగ్గర సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రొంపిచర్ల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని హైవే పై ఫ్లైఓవర్ నిర్మాణానికి అవకాశాలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ కొరారు అనంతరం నోడల్ అధికారి%జు -ణూ=% ఈ%-%డిఎఆర్ యాప్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ తో పాటు జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవ కుమార్, రవాణా శాఖ అధికారులు,మెడికల్ ఆఫీసర్ రవి, ఆర్ అండ్ బి.ఈఈ, ఆర్టీసీ ఆర్.ఎం అజిత కుమారి,ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులు మరియు పాల్గొన్నారు.

# టాప్ -5 ర్యాంకులో మాచర్ల నియోజకవర్గం

### -రాష్ట్రస్థాయిలో నిలిపిన శ్రేణులకు అభినందనలు

### -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల : జూలై 29 మంగళవారం (లక్ష్యం న్యూస్) ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు జూలై 2న రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మొదలుపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వాహణలో మాచర్ల నియోజకవర్గం స్టేట్ ర్యాంకును కౌవసం చేసుకుంది. 175 నియోజకవర్గాల్లో అధిష్టానం నిర్వహించిన సర్వేలో ఇంటింటికి టీడీపీని తీసుకుపోవడంలోనూ.., కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంలోనూ.., ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ను మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శ్రేణులు ముందున్నట్లు నివేదికలు తెలిపాయి. దీంతో సుపరిపాలన కార్యక్రమాన్ని ఎంతో నిబద్ధతతో నిర్వహించి.., ప్రజలకు చేరువుగా ప్రభుత్వ కార్యక్రమాలను తీసుకెళ్లేందుకు ప్రణాళికబద్ధంగా ఎమ్మెల్యే జూలకంటి కనపర్చిన ప్రతిభకు పార్టీ అధిష్టానం మాచర్ల నియోజకవర్గాని స్టేట్ టాప్-5 ర్యాంకును కేటాయిస్తూ ప్రశంసించింది.

**సుపరిపాలనలో తొలి అడుగు నూతన ఉత్సాహాన్ని తెచ్చింది..!**

**ఈ ఘనత ప్రతిఒక్క కార్యకర్తకు అంకితం %-% ఎమ్మెల్యే జూలకంటి**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం, రాష్ట్రస్థాయిలో మాచర్ల నియోజకవర్గాన్ని టాప్ -5 లో నిలింపేందుకు పాటుపడ్డ ప్రతిఒక్క కార్యకర్తకు ఈ ఘనత అంకితమని ఎమ్మెల్యే జూలకంటి ప్రశంసించారు. ప్రభుత్వానికి, ప్రజలకు టీడీపీ శ్రేణులు వారధిగా నిలిచి.., మై టీడీపీ యాప్ ను సమర్ధవంతంగా సద్వినియోగంపర్చుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జ్ లకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అభినందించారు.

# కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి: రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్



విజయపురిసౌత్ : జూలై 29 మంగళవారం (లక్ష్యం న్యూస్)సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి పాలనలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్ అన్నారు.'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని మంగళవారం ద్వారకాపురి గ్రామంలో ఆయన నిర్వహించారు.దారునాయక్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ఏడాది పాలన గురించి వివరించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికివందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం పథకం,యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమ పథకాలనుప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుణదలా నాయక్,వెంకటేశ్వర్లు నాయక్, ప్రశాంత్, రామయ్య, రామాంజి నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అమరావతి రోడ్ లోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించిన నగర కమిషనర్



గుంటూరు లక్ష్యం న్యూస్ జూలై 29 ::అన్నక్యాంటీన్లను పేదల ఆకలి తీర్చే అన్నపూర్ణగా ప్రజలు ఆదరిస్తున్నారని, క్యాంటీన్ కి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం అందించేందుకు అక్షయ పాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం అమరావతి రోడ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో ఏర్పాటు చేసిన 7 అన్న క్యాంటీన్లకు ప్రతి రోజు ఆహారం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతూ ఉందన్నారు. అక్షయపాత్ర సిబ్బంది ప్రతి రోజు ఇండెంట్ రూపొందించేప్పుడు క్యాంటీన్ కి వచ్చే వారికి ఆహారం అందలేదని ఫిర్యాదు రాకుండా చూడాలన్నారు. అలాగే జిఎంసి నుండి క్యాంటీన్ల వారీగా విధులు కేటాయించిన నోడల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు కల్పించాలన్నారు. క్యాంటీన్లలో శుచి, శుభ్రత పాటించాలని స్పష్టం చేశారు.

# వడ్డెర్ల అభివృద్ధికి చర్యలు తీసుకోండి...!





అమరావతి, జూలై 29 (లక్ష్యం ప్రతినిధి) : రాష్ట్రంలోని వడ్డెర్ల అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాల్లోనూ తక్షణమే చర్యలు చేపట్టాలని ఏపీ వడ్డెర సహకార సంఘం చైర్మన్ మల్లె ఈశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార అడిషనల్ రిజిస్టర్‌ను కోరారు. ఈమేరకు మంగళవారం ఆయన అడషినల్ రిజిస్టార్‌తో భేటీ అయిన సమయంలో వడ్డెర కోపరేటివ్ సొసైటీలకు సంబంధించిన ఉత్తర్వులు జారీ విషయంలో ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం వడ్డెర్ల అభివృద్ధికి పూర్తి నిర్లక్ష్యం వహించడంతో వెనుబడ్డబారని, కూటమి ప్రభుత్వంలో త్వరితగతిన ఉత్తర్వులు జారీ చేసి వడ్డెర్లకు చేయూత అందించాలని మల్లె ఈశ్వరరావు వడ్డెర ఏపీ సహకార అడిషనల్ రిజిస్టార్‌ను కోరారు.

# సాగర్ 26 క్రస్టు గేట్ల నుంచి నీటి విడుదల

# నాగార్జున సాగర్ ప్రాజెక్టు కు భారీగా వరద



విజయపురిసౌత్: జూలై 29 మంగళవారం (లక్ష్యం న్యూస్)నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి భారీగా వరద వస్తుండటం తో సాగర్ ప్రాజెక్టు 26 గేట్ల ను 5 అడుగుల మేర ఎత్తి 2,04,048 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.మంగళవారం ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ ,నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రేడియల్ క్రస్టు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. రెండు లక్షలకు పైగా వరద రావడంతో 18 సంవత్సరాల తర్వాత మళ్ళీ 2జులై నెలలో సాగర్ గేట్లను తెరిచి నీటిని దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 587.60 అడుగులుగా ఉంది.సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 312.0450 టీఎంసీ లు కాగా ప్రస్తుతం సాగర్ లో 305.8626 నీరు ఉంది.సాగర్ ప్రాజెక్టు నుంచి మొత్తం అవుట్ ఫ్లో గా 2,48,235 లక్షల క్యూసెక్కుల వరద విడుదల అవుతోంది.

# రెడ్డిపాలెం టోల్‌గేట్ వద్ద ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు



బాపట్ల జూలై 29 ( లక్ష్యం న్యూస్)బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్‌గేట్ హైవే వద్ద మంగళవారం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. చందోలు ఎస్సై వెంకట శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీలలో భాగంగా వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, బీమా పత్రాలు వంటి కీలక ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉన్నారా లేదా అని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. పత్రాలు లేని వాహనదారులపై మోటారు వాహన చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట శివకుమార్ యాదవ్ తెలిపారు. రహదారి భద్రతను పెంపొందించడం, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశమని పోలీసులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని, వాహనదారులు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలను వెంట తెచ్చుకోవాలని పోలీసులు సూచించారు.